# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 15 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 288/ పేజీలు : 8 / వెల : రూ.5/-




డిగ్రీ సిలబస్ మారుతుందోచ్..



## రూ.5వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం

- విద్యార్థుల కలలను నిజం చేయడమే తమ లక్ష్యం
- రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం
- దేశాన్ని ప్రపంచం ముందు గొప్పగా చూపించిన నేత...నవీన భారత రూపశిల్పి నెహ్రూ
- రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం..
- ఇటీవలే హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం
- రాష్ట్రంలో గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి
- బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం
- ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పదోన్నతులు ఇచ్చాం..బదిలీలు చేశాం
- టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : విద్యార్థుల కలలను నిజం చేయడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం ప్రసంగించారు. "రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నాం. జవహర్‌లాల్ నెహ్రూ భారత తొలి ప్రధానే కాదు.. దేశాన్ని ప్రపంచం ముందు గొప్పగా చూపించిన నేత. నవీన భారత రూపశిల్పి నెహ్రూ. రూ.5వేల కోట్లతో రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం. ఇటీవలే హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం. రాష్ట్రంలో గత పదేళ్లలో 5వేల పాఠశాలలు మూతపడ్డాయి. బడ్జెట్‌లో 7 శాతానికి పైగా నిధులు విద్యాశాఖకు కేటాయించాం.

2

## విశాఖలో 25 వేల మందికి ఉపాధి..

### అసెంబ్లీలో చంద్రబాబు ప్రకటన

సాగర నగరానికి కొత్త వెలుగులు రాబోతున్నాయి. ఈ నెల 29 విశాఖ రాబోతున్న ప్రధాని మోదీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేయబోతున్నారు.

## 'ఆర్‌ఆర్‌ఆర్'లా రఘురామకృష్ణరాజు...

# సంచలనాలు సృష్టించాలి

- 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాలో నాటు నాటు పాట ఎంత పాపులర్ అయ్యిందో..
- రఘురామకృష్ణరాజు రచ్చబండ ప్రోగ్రాం రాజకీయాల్లో అంతే పాపులర్ అయ్యింది
- రఘురామకు సీఎం చంద్రబాబు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు
- తెలుగుబిడ్డగా పంచెకట్టులో వచ్చిన రఘురామ.. స్పీకర్ స్థానానికి నిండుతనం తీసుకొచ్చారు
- కొత్త బాధ్యతలో రఘురామను చూస్తుంటే సంతోషం కలుగుతోంది
- పోరాట యోధుడు రఘురామ..ఒకే రోజులో ఫిర్యాదు, ఎఫ్ఐఆర్, అరెస్టు మూడూ జరిగాయి
- శుక్రవారం అరెస్టు చేస్తే కోర్టు ఉండదు కాబట్టి జైల్లో పెట్టొచ్చని కుట్ర చేశారు
- పోలీసు కస్టడీలో ఉన్న రఘురామపై దాడి చేయడం దారుణం
- లాఠీలు, రబ్బర్ బెల్టులతో అరికాళ్లపై కొట్టారు
- కొట్టినట్టు కోర్టులో చెబితే కస్టడీకి వచ్చినప్పుడు చంపేస్తామని బెదిరింపులు
- ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు పంపి వైద్య పరీక్షలు చేయాలని కోర్టు చెప్పింది
- ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లకుండా నివేదికను తారుమారు చేసేందుకు యత్నం
- పోరాట యోధుడిగా గెలిచిన రఘురామను అభినందిస్తున్నా...: సీఎం చంద్రబాబు
- వాళ్లే ఈరోజు సభలో అడుగు పెట్టలేకపోయారు : డిప్యూటీ సీఎం పవన్

2 లో




**ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో నాటు నాటు పాట ఎంత పాపులర్ అయ్యిందో.. రఘురామకృష్ణరాజు రచ్చబండ ప్రోగ్రాం రాజకీయాల్లో అంత పాపులర్ అయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.**

**అమరావతి:** 'ఆర్‌ఆర్‌ఆర్' సినిమాలో నాటు నాటు పాట ఎంత పాపులర్ అయ్యిందో.. రఘురామకృష్ణరాజు రచ్చబండ ప్రోగ్రాం రాజకీయాల్లో అంతే పాపులర్ అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా రఘురామకృష్ణరాజు బాధ్యతలు



చేపట్టిన తర్వాత అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా రఘురామకు సీఎం చంద్రబాబు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. తెలుగుబిడ్డగా పంచెకట్టులో వచ్చిన రఘురామ.. స్పీకర్ స్థానానికి నిండుతనం తీసుకొచ్చారని చంద్రబాబు కొనియాడారు. కొత్త బాధ్యతలో రఘురామను చూస్తుంటే సంతోషం కలుగుతోందన్నారు.

**పోరాట యోధుడు రఘురామ..** "ఒకే రోజులో ఫిర్యాదు, ఎఫ్ఐఆర్, అరెస్టు మూడూ జరిగాయి. శుక్రవారం అరెస్టు చేస్తే కోర్టు ఉండదు కాబట్టి జైల్లో పెట్టొచ్చని కుట్ర చేశారు. పోలీసు కస్టడీలో ఉన్న

## ఉపాధి కల్పన ఆధారంగా పరిశ్రమలకు

# ప్రోత్సాహకాలు

- 2024-29 మధ్య కాలంలో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నాం
- ఏపీ పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0ను టీజీ భరత్ శాసనసభలో ప్రవేశపెట్టారు
- "జగన్ పాలన కారణంగా పారిశ్రామికవేత్తలు ఏపీని ఉత్తర కొరియాతో పోల్చారు
- అధికారంలోకి వస్తూనే పీపీఏలను రద్దు చేయటం వల్ల ఏపీకి వచ్చిన అపప్రద ఇది
- ఇటీవల దుబాయ్‌లో జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సులో ఏపీ సానుకూలతలను వివరించా..
- ప్రత్యేకించి రూ.83వేల కోట్ల విదేశీ పెట్టుబడులు ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం
- 5 లక్షల ఉద్యోగాలతో పాటు, 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం
- పోర్టులకు దగ్గరగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రవాణా వ్యయం తగ్గుతుంది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంగా మార్చుకున్నాం
- ఎంఎస్ఎంఈలను బలోపేతం చేయడం కూడా ఈ పాలసీ లక్ష్యం
- నాలుగు కేటగిరీలుగా పరిశ్రమల్ని వర్గీకరించి ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించాం
- పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్

2 లో

**2024-29 మధ్య కాలంలో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నామని పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు.**



**అమరావతి :** 2024-29 మధ్య కాలంలో రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నామని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఏపీ పారిశ్రామికాభివృద్ధి పాలసీ 4.0ను టీజీ భరత్ శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన సభలో మాట్లాడారు. "జగన్ పాలన కారణంగా పారిశ్రామికవేత్తలు ఏపీని ఉత్తర కొరియాతో పోల్చారు. అధికారంలోకి వస్తూనే పీపీఏలను రద్దు చేయటం వల్ల ఏపీకి వచ్చిన అపప్రద ఇది. ఇటీవల దుబాయ్‌లో జరిగిన పారిశ్రామికవేత్తల సదస్సులో ఏపీ సానుకూలతల గురించి వివరించా. గతంలో హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన చంద్రబాబు మళ్లీ ఏపీలో అధికారంలో



## శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు మండలిలో మంత్రి

# లోకేశ్ ఫైర్

- గతంలో శాసనసభ సాక్షిగా తన తల్లిని వైకాపా సభ్యులు అవమానించారు
- సీఎం చంద్రబాబును ఉద్దేశించి వైకాపా సభ్యులు చేసిన వ్యాఖ్యలపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం
- ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చంద్రబాబు సభకు వచ్చారు..సింహంలా సింగిల్‌గా నిలబడ్డారు
- శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించిన తర్వాతే.. ఆవేదనతో ఆయన ప్రతిజ్ఞ చేసి వెళ్లిపోయారు
- తెదేపా నేతలపై మళ్లీ ఇవాళ అసభ్యకర పోస్టులు చేస్తున్నారు. మాట్లాడాలను కుంటే మేమూ మాట్లాడగలం
- ఏనాడూ జగన్ కుటుంబం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు
- ఆ రోజు నా తల్లిని అవమానించింది మీకు గుర్తుకు రాలేదా?

**అమరావతి :** గతంలో శాసనసభ సాక్షిగా తన తల్లిని వైకాపా సభ్యులు అవమానించారని మంత్రి లోకేశ్ అన్నారు. బడ్జెట్ సమావేశాల మూడో రోజు ఆయన శాసనమండలిలో మాట్లాడారు. సీఎం చంద్రబాబును ఉద్దేశించి వైకాపా సభ్యులు చేసిన వ్యాఖ్యలపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ప్రతిపక్షంలో ఉన్నప్పుడు

..2వ పేజీలో

## గత ఐదేళ్లలో 227 ఎంవోయూలు...

# పైసా పెట్టుబడి రాలేదు

గత ఐదేళ్లలో పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచటం వల్ల | పరిశ్రమలు మనుగడ సాధించలేని పరిస్థితి ఏర్పడింది

**గడచిన ఐదేళ్లలో 227 ఎంవోయూలు జరిగినా రాష్ట్రానికి పైసా పెట్టుబడి రాలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు.**

- పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారు..
- 1995 కంటే ముందు లైసెన్స్ రాజ్ కారణంగా పెట్టుబడులు రాలేదు
- ఆర్థిక సంస్కరణల కారణంగా ఏపీలోనూ ఐటీని ప్రోత్సహించగలిగాం
- 2047 నాటికి భారత్ నంబర్ వన్ దేశంగా తయారైతే ఏపీ కూడా
- దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉండాలనే ఈ పాలసీలు తీసుకొచ్చాం
- యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ప్రాధాన్యత..
- ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా విధానం మార్చుకున్నాం
- ఉత్పత్తి వ్యయం తగ్గించటం, బ్రాండ్.. ఇలా అన్ని అంశాల్లోనూ దృష్టి పెట్టాం
- ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతాం
- పెట్టుబడి ప్రాజెక్టులు అనుకున్న సమయానికే మొదలయ్యేలా ఓ ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు
- రియల్ టైమ్‌లోనే అనుమతుల జారీ, సెల్ఫ్ సర్టిఫికేషన్ అంశాన్ని కూడా తీసుకురావాలి
- సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం
- ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలన్నది మా విధానం
- ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీని.. అన్ని రాష్ట్రాల విధానాల్ని అధ్యయనం చేసి రూపొందించాం
- ఏ విధానమైనా 2024-29 వరకూ అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటాం
- పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాం : ఏపీ సీఎం

2 లో



**అమరావతి:** గత ఐదేళ్లలో పన్నులు, కరెంటు ఛార్జీలు పెంచటం వల్ల పరిశ్రమలు మనుగడ సాధించలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని గుర్తు చేశారు. "1995 కంటే ముందు లైసెన్స్ రాజ్ కారణంగా పెట్టుబడులు రాలేదు. ఆ తర్వాత ఆర్థిక సంస్కరణల కారణంగా ఏపీలోనూ ఐటీని ప్రోత్సహించగలిగాం. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒకరు తెలుగువారే

# గత ఐదేళ్లలో 227 ఎంవోయూలు.. పైసా పెట్టుబడి రాలేదు



**(మొదటిపేజి తరువాయి)** ఉన్నారంటే అప్పటి విధానపరమైన నిర్ణయమే కారణం. 2047 నాటికి భారత్ నంబర్ వన్ దేశంగా తయారైతే ఏపీ కూడా దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా ఉండాలనే ఈ పాలసీలు తీసుకొచ్చాం. యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ప్రాధాన్యత. ఈజ్ ఆఫ్ డూయింగ్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా విధానం మార్చుకున్నాం. ఉత్పత్తి వ్యయం తగ్గించటం, బ్రాండ్.. ఇలా అన్ని అంశాల్లోనూ దృష్టి పెట్టాం. ప్రతి కుటుంబంలోనూ ఒక పారిశ్రామికవేత్త అనే నినాదాన్ని సాధ్యం చేసి చూపుతాం. పెట్టుబడి ప్రాజెక్టులు అనుకున్న సమయానికే మొదలయ్యేలా ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశాం. రియల్ టైమ్‌లోనే అనుమతుల జారీ, సెల్ఫ్ సర్టిఫికేషన్ అంశాన్ని కూడా తీసుకురావాలని భావిస్తున్నాం. సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలు కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయాలన్నది మా లక్ష్యం. ఉత్పత్తిలో ఏపీని గ్లోబల్ డెస్టినేషన్‌గా మార్చాలన్నది మా విధానం. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీని.. అన్ని రాష్ట్రాల విధానాల్ని అధ్యయనం చేసి రూపొందించాం. ఏ విధానమైనా 2024-29 వరకూ అమల్లో ఉండేలా చర్యలు తీసుకుంటాం. 175 నియోజకవర్గాల్లో ప్రతీ చోటా పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ప్రణాళిక రూపొందించాం. పోర్టు ఆధారిత పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతాం" అని సీఎం తెలిపారు.


## డిప్యూటీ స్పీకర్‌గా... బాధ్యతలు చేపట్టిన రఘురామ

**శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామకృష్ణరాజును స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టారు.**



**అమరావతి :** శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన రఘురామకృష్ణరాజును స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టారు. దీంతో ఆయన డిప్యూటీ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రఘురామను చంద్రబాబు, పవన్, అయ్యన్నపాత్రుడు అభినందించారు. అనంతరం తెదేపా, జనసేన, భాజపా ఎమ్మెల్యేలు స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఆవర్తనం ఎఫెక్ట్.. ఏపీలోని ఈ ప్రాంతాలకు రెయిన్ అలెర్ట్..



**నవంబర్ 15, శుక్రవారం కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ మరియు తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.**

నైరుతి బంగాళాఖాతం, ఉత్తర తమిళనాడు తీర ప్రాంతములో నున్న బుధవారం నాటి ఉపరితల ఆవర్తనం ఇప్పుడు దక్షిణ తమిళనాడు & పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో విస్తరించి ఉంది. ఆంధ్ర ప్రదేశ్, యానంలో దిగువ ట్రోపో ఆవరణములో ఈశాన్య / తూర్పు గాలులు వీస్తున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ సూచనలు ఇప్పుడు తెలుసుకుందాం...

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం:-** గురువారం:- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**శుక్రవారం, శనివారం :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

**దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్:- గురువారం:-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

**శుక్రవారం, శనివారం :-** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది.

**రాయలసీమ :-** గురువారం, శుక్రవారం, శనివారం :- తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది.

## రూ.5వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు నిర్మిస్తాం

**(మొదటిపేజి తరువాయి)**

ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించాలని పదోన్నతులు ఇచ్చాం, బదిలీలు చేశాం. 11,062 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. టీచర్ పోస్టుల భర్తీ ద్వారా విద్యపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని నిరూపించాం" అని సీఎం తెలిపారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

### శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు

## మండలిలో మంత్రి లోకేశ్ ఫైర్


**(మొదటిపేజి తరువాయి)** కూడా చంద్రబాబు సభకు వచ్చారు. సింహంలా సింగిల్‌గా నిలబడ్డారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించిన తర్వాతే.. ఆవేదనతో ఆయన ప్రతిజ్ఞ చేసి వెళ్లిపోయారు. తెదేపా నేతలపై మళ్లీ ఇవాళ అసభ్యకర పోస్టులు చేస్తున్నారు. మాట్లాడాలను కుంటే మేమూ మాట్లాడగలం. ఏనాడూ జగన్ కుటుంబం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఆ రోజు నా తల్లిని అవమానించింది మీకు గుర్తుకు రాలేదా? అప్పుడు అన్ని మాట్లాడిన జగన్ ఇప్పుడు సభకు ఎందుకు రావడం లేదు. నా తల్లిని అవమానించిన వారికి ఎన్నికల్లో టికెట్లు ఎలా ఇచ్చారు"

## విశాఖలో 25 వేల మందికి ఉపాధి..

### అసెంబ్లీలో చంద్రబాబు ప్రకటన

**సాగర నగరానికి కొత్త వెలుగులు రాబోతున్నాయి. ఈ నెల 29 విశాఖ రాబోతున్న ప్రధాని మోదీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేయబోతున్నారు.**

ఇప్పటికే అమరావతి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.. విశాఖపై కూడా స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఈనెల 29న విశాఖలో పర్యటించబోతున్నారు ప్రధాని



మోదీ. ఏపీకి రానున్న గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్ట్‌లో ఒక దానికి పుడిమడకలో శంఖుస్థాపన చేయబోతున్నారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటించారు. %చీూజ, ూ్రా +జుచీజూ%ల ఫిఫ్టీ ఫిఫ్టీ భాగస్వామ్యంతో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం కాబోతుంది. మూడు దశల్లో రాబోతున్న ప్రాజెక్ట్‌కు 84,700 కోట్ల రూపాయల పెట్టుబడులు రాబోతున్నాయి. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 25 వేల మందికి ఉపాధి లభించనుందని సీఎం చంద్రబాబు ప్రకటించారు. విజయవాడ కేంద్రంగా కార్యకలాపాలు జరగనున్నాయి. గతంతో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు మారాయాని అన్నారు సీఎం చంద్రబాబు. ఇంటి దగ్గరే కరెంట్ ఉత్పత్తి చేసుకునే పరిస్థితులు వచ్చాయన్నారు. గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామన్న సీఎం చంద్రబాబు.. ఉత్పత్తి వ్యయం తగ్గించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఎండ్ టు ఎండ్ సొల్యూషన్ కాన్సెప్ట్‌లో సోలార్ ప్యానెల్స్ రాష్ట్రంలో ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు సీఎం. ఈమధ్యే రిలయన్స్ గ్రూప్, ఏపీ ప్రభుత్వంతో %మీూఖ% కుదుర్చుకుందన్న సీఎం చంద్రబాబు రెండున్నర లక్షల మందికి ఉపాధి కల్పించేలా 65 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతుందన్నారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రానికి %+ూు% బెనిఫిట్స్ వస్తాయన్నారు.

## ఉపాధి కల్పన ఆధారంగా... పరిశ్రమలకు ప్రోత్సాహకాలు

**(మొదటిపేజి తరువాయి)** ఉన్నారని తెలియజేశా. ప్రత్యేకించి రూ.83వేల కోట్ల విదేశీ పెట్టుబడులు ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 5 లక్షల ఉద్యోగాలతో పాటు, 175



నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయబోతున్నాం. ఏరోస్పేస్, ఈవీలు, బయోటెక్నాలజీ, పునరుద్పాదక విద్యుత్, సెమీకండక్టర్ పరిశ్రమలు ఏపీకి తీసుకొచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. పోర్టులకు దగ్గరగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రవాణా వ్యయం తగ్గుతుంది. అందుకే అక్కడ ప్రత్యేక కారిడార్‌లు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంగా మార్చుకున్నాం. ఎంఎస్‌ఎంఈలను బలోపేతం చేయడం కూడా ఈ పాలసీ లక్ష్యం. నాలుగు కేటగిరీలుగా పరిశ్రమల్ని వర్గీకరించి ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించాం. ఉపాధి కల్పన ఆధారంగా పరిశ్రమలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. కర్బన రహిత పరిశ్రమలకు, తొలుత ఏర్పాటు చేసే 200 పరిశ్రమలకు కూడా ప్రత్యేక ప్రోత్సాహకాలు ఉంటాయి" అని మంత్రి వివరించారు.

# డిగ్రీ సిలబస్ మారుతుందోచ్..

### వచ్చే విద్యా సంవత్సరం నుంచి కొత్త సిలబస్ అమలు

**సంప్రయాద డిగ్రీ కోర్సుల్లో సిలబస్ ఎప్పటికోగాని మారదు. ఏదో తూతూ మంత్రంగా ఆయా కాలేజీలు పాఠాలు చెప్పి, పరీక్షలు పెట్టి డిగ్రీ పట్టాలు ఇచ్చి.. మమ అనిపించేస్తున్నాయి. దీంతో విద్యార్థులు బయటకు వచ్చాక ఉద్యోగాలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పద్ధతికి స్వస్తి చెప్పేందుకు ఉన్నత విద్యా మండలి కంకనం కట్టుకుంది..**

**హైదరాబాద్, నవంబర్ 14:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కాలేజీల్లో ఆరేళ్ల తర్వాత కొత్త పాఠ్య ప్రణాళికరానుంది. ఈ మేరకు డిగ్రీ సిలబస్‌ను సమీక్షించి ఇప్పటికి



అవసరాలకు తగ్గట్లు మార్చాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి నిర్ణయించింది. ఇంజినీరింగ్ కోర్సులకు యూనివర్సిటీలు మూడేళ్లకోసారి రివిజన్ చేస్తుండగా, సంప్రదాయ డిగ్రీ కోర్సుల్లో సిలబస్ మాత్రం ఎప్పటికప్పుడు మార్పులకు నోచుకోవడం లేదు. నామమాత్రంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించి, పరీక్షలు నిర్వహించి, పట్టాలిచ్చి పంపించేస్తున్నారు. దీంతో ఆయా డిగ్రీలు వారికి ఏ విధంగానూ ఉపయోగపడక అవస్థలు పడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో డిగ్రీ సిలబస్‌ను మార్చేందుకు ఉన్నత విద్యామండలి కార్యచరన రూపొందించింది. తెలంగాణ రాష్ట్రంలో ఏటా ఇంజినీరింగ్‌లో దాదాపు లక్ష మంది విద్యార్థులు ప్రవేశాలు పొందుతున్నారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీబీఎం, బీబీఏ, బీసీఏల్లో 2 లక్షల మంది విద్యార్థులు చేరుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, యూనివర్సిటీ, రెసిడెన్షియల్, ప్రైవేట్, డిగ్రీ కళాశాలలు 1100 వరకు ఉన్నాయి. వాటిలో 80 ప్రభుత్వ, మరో 20 ప్రైవేటు డిగ్రీ కాలేజీలకు యూజీసీ ప్రతిపత్తి ఉంది. దీంతో ఆ కాలేజీలకు 20 నుంచి 30 శాతం సిలబస్ మార్చుకునే అవకాశం ఉంది. దీంతో అవి ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు చేస్తున్నాయి. మిగిలిన కాలేజీల్లో మాత్రం ఉన్నత విద్యామండలి నిర్ణయించిందే సిలబస్‌గా కొనసాగుతుంది. ప్రస్తుతం నైపుణ్యం ఉన్న విద్యార్థులకే ఉద్యోగావకాశాలు దక్కుతున్నాయి. ఈ క్రమంలో నేటి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికను సమీక్షించి, నేటి అవసరాలకు తగ్గట్లుగా దానిని మార్చాలని విద్యామండలి నిర్ణయించింది. ఇందుకు సంబంధించి త్వరలో సబ్జెక్టు రివిజన్ కమిటీలను నియామకం చేయనుంది. ముఖ్యంగా డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు దక్కేలా వారిలో నైపుణ్యాలను పెంచడం, కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అనుసంధానం చేయడం ధ్యేయంగా సిలబస్‌లో మార్పులు చేసేందుకు సంకల్పించింది. దీనితోపాటు ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్టులకు పెద్ద పీట వేయడంవంటి చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యా మండలి భావిస్తోంది. వీలైనంత వరకు డిగ్రీ కొత్త సిలబస్‌కు సాంకేతికతను మిళితం చేయాలని యోచిస్తుంది. తరగతి గది బోధనకు ప్రాధాన్యం తగ్గించి ప్రాక్టికల్స్‌కు పెద్దపీట వేయాలని నిపుణులు సూచిస్తురు. ఉన్నత విద్యామండలి మాత్రం త్వరలో సబ్జెక్టులు వారీగా నిపుణుల కమిటీలను నియమించి సమీక్షించాలని నిర్ణయించినట్లు సమాచారం. 2025-26 విద్యా సంవత్సరం నుంచి కొత్త సిలబస్ అమల్లోకి తీసుకువచ్చేలా కార్యచరణ రూపొందిస్తుంది. విద్యామండలి నిర్ణయించిన సిలబస్‌తో తెలుగు అకాడమీ పాఠ్య పుస్తకాలను సైతం ముద్రించనున్నారు. కాగా రాష్ట్రంలో చివరిసారిగా 2019లో డిగ్రీ పాఠ్యప్రణాళికను మార్చారు. అంటే ఇప్పటి వరకు 6 విద్యా సంవత్సరాలు పూర్తయ్యాయి. గత మూడేళ్లలో బీకాం డేటా సైన్స్, బీఎస్సీ ఏఐ అండ్ ఎంఎల్ లాంటి విభిన్న కోర్సులను ప్రవేశపెట్టినా పాఠ్య ప్రణాళిక మార్పుపై మాత్రం పెద్దగా దృష్టి సారించలేదు. ఈ విద్యాసంవత్సరం పూర్తయ్యేలోగా అన్ని డిగ్రీ కోర్సుల్లో సిలబస్ మార్చాలని ఉన్నత విద్యామండలి అడుగులు వేస్తుంది.

## అయ్యప్ప భక్తులకు... గుడ్ న్యూస్..

### తక్కువ ధరకే మన్నికైన ఇరుముడి బ్యాగ్స్ ..

**కార్తీక మాసం మొదలు మకర సంక్రాంతి వరకూ తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణ భారతంలో అయ్యప్ప స్వాముల దర్శనం ఇస్తారు. 41 రోజుల పాటు దీక్షను చేపట్టి భక్తి శ్రద్దలతో ఇరుముడి కట్టి అయ్యప్ప శరణు ఘోషతో శబరిమల చేరుకొని అయ్యప్పస్వామిని దర్శించుకుంటారు. అయితే స్వాములు ఇరుముడి కట్టుకునే నల్లని బ్యాగ్స్ ను తక్కువ ధరతో తెలంగాణాలోని ఆది శంకరాచార్య మఠం వారు అందిస్తున్నారు.**

కార్తీక మాసం ఆధ్యాత్మిక మాసం. అనేక పండగలు, పర్వదినాలను జరుపుకుంటారు. ఈ నెల శివకేశవులతో పాటు హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి పరమ ప్రీతికరమైన



మాసం కార్తీక మాసం. అయ్యప్ప స్వామిని దర్శించుకోవడానికి శబరిమల కు వెళ్లేందుకు భక్తులు అయ్యప్ప స్వామి మాలను ధరిస్తారు. 41 రోజుల పాటు మండల దీక్ష కొందరు.. జ్యోతి దర్శనం కోసం కొందరు దీక్షను పాటించి అనంతరం భక్తిశ్రద్దలతో ఇరుముడి కట్టుకుని శబరిమల చేరుకుని అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని తమ మొక్కులు చెల్లించుకుంటారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అయ్యప్ప భక్తులు చేసే దీక్ష గురించి ఎంత చెప్పినా తక్కువే అని అంటారు. స్వాములు అయ్యప్ప దర్శనం కోసం వెళ్ళడానికి ముందు ఇరుముడి కట్టుకుంటారు. ఈ ఇరుముడులను ప్రతేకంగా నల్లని బట్టతో తయారు చేసిన బ్యాగ్స్ లో కడతారు. ఈ నేపథ్యంలో శబరిమల యాత్రకు వెళ్ళే స్వాముల కోసం ఇరుముడి బ్యాగ్స్‌ను మహిళా సాధికారతలో భాగంగా అందిస్తోంది. కళడి శ్రీ ఆది శంకర మఠం, తెలంగాణ ఐతే మాతృ శంకరం సంయుక్తంగా అయ్యప్ప స్వాములకు ఇరుముడి బ్యాగ్స్‌ను తక్కువ ధరకే మన్నికైన బ్యాగ్స్‌ను అందించనుంది. జగద్గురు ఆదిశంకరాచార్యులు మానవాళికి అందించిన ఆధ్యాత్మిక వారసత్వాన్ని సంరక్షిస్తూ వేద సంప్రదాయాన్ని ముందు తరాలకు ఆదిశంకర మఠం అందిస్తోంది. ఈ కాలడి శ్రీ ఆదిశంకర మఠం తెలంగాణాలోని సికింద్రాబాద్‌లో కౌకూర్ గ్రామం బొల్లారంలో ఉంది. ఈ మఠం ద్వారా అయ్యప్ప భక్తులకు అందిస్తున్న ఇరుముడి బ్యాగ్స్ ను ఆన్ లైన్ ద్వారా ముందుగా బుక్ చేసుకోవచ్చు అని ఆలయ సిబ్బంది పేర్కొంది. ఇరుముడి బ్యాగ్స్ కోసం ఆర్డర్ చేయడానికి ఈలింక్‌పై క్లిక్ చేయండి. పెద్ద మొత్తంలో (100 కంటే ఎక్కువ)గా ఇరుముడి బ్యాగ్స్‌ను ఆర్డర్ల ఇచ్చే భక్తులకు కస్టమైజ్డ్ ప్రింట్ అందుబాటులో ఉన్నట్లు పేర్కొంది.

# 'ఆర్ఆర్ఆర్'లా రఘురామకృష్ణరాజు సంచలనాలు సృష్టించాలి

**(మొదటిపేజి తరువాయి)** రఘురామపై దాడి చేయడం దారుణం. లా ఠీలు, రబ్బర్ బెల్టులతో అరికాళ్లపై కొట్టారు. కొట్టినట్టు కోర్టులో చెబితే కస్టడీకి వచ్చినప్పుడు చంపేస్తామని బెదిరించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు పంపి వైద్య పరీక్షలు చేయాలని కోర్టు చెప్పింది. ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లకుండా నివేదికను తారుమారు చేసేందుకు యత్నించారు. వైద్యపరీక్షల నివేదిక కోర్టులో సమర్పించేందుకు ఆలస్యం చేశారు. రఘురామను తీసుకురావాలని కోర్టు చెబితే తీసుకెళ్లకుండా మొరాయించారు. చివరికి హైదరాబాద్ మిలిటరీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేశారు. ఆ నాటి సీఎం.. రఘురామకృష్ణరాజును పోలీసులతో కొట్టించి, ఆ దృశ్యాలను సెల్‌ఫోన్‌లో చూసి పైశాచిక ఆనందం పొందారు. రఘురామ ఎంపీగా పనిచేసిన ఐదేళ్లలో నియోజకవర్గానికి రానియ్యకపోతే.. రచ్చబండ కార్యక్రమం ద్వారా ప్రజలకు దగ్గరయ్యారు. పోరాట యోధుడిగా గెలిచిన రఘురామను అభినందిస్తున్నా. ఆ నాడు మిమ్మల్ని రాష్ట్రానికి రానీయని వాళ్లు.. నేడు మీ ముందు సభలోకి రాలేని, కూర్చోలేని పరిస్థితి వచ్చింది. ఇది.. దేవుడు రాసిన స్క్రిప్టు" అని చంద్రబాబు అన్నారు.

**వాళ్లే ఈరోజు సభలో అడుగు పెట్టలేకపోయారు: డిప్యూటీ సీఎం పవన్**

"నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గంలో మిమ్మల్ని అడుగు పెట్టనివ్వమని ఛాలెంజ్ చేసిన వాళ్లే ఈ రోజు మీ ముందు సభలో అడుగు పెట్టలేకపోయారు. కర్మ అంత బలంగా ఉంటుంది" అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డిప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన రఘురామ కృష్ణరాజుకు పవన్ అభినందనలు తెలిపారు. ఆయన పోరాట పటిమను కొనియాడారు. "ఉండి నియోజకవర్గం నుంచి 56వేల పైచిలుకు ఓట్లతో గెలిచి మీరు అసెంబ్లీకి వచ్చారు. గత ప్రభుత్వం రాజకీయాలను నేరమయం చేసింది. నేరస్థులు అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో మొన్నటి వరకూ చూశాం. గత ప్రభుత్వంలో అందరూ ఏదో రకంగా ఇబ్బందులు పడ్డారు. రాజకీయాల్లో నేరస్థులకు స్థానం ఉండకూడదు. దురదృష్టవశాత్తూ 2019లో నేరస్థులు అధికారంలోకి వచ్చారు" అని పవన్ అన్నారు.

## గ్రామాల అభివృద్ధికిప్రతిపాదనలు

# తయారు చేయండి

**చిప్పగిరిఎంపీడీవో అల్లా బకాష్**

**రాయలసీమ కోఆర్డినేటర్ నవంబర్ 14 సూర్య న్యూస్** 2025– 26 ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామంలో ఆయా శాఖల అధికారులు అభివృద్ధికి ప్రతిపాదనలు తయారు చేయాలని






చిప్పగిరి ఎంపీడీవో అల్లా బకాష్ సూచించారు. గురువారం మండల కేంద్రమైన చిప్పగిరి ఎంపీడీవో కార్యాలయ సమావేశ భవనంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ అల్లా బకాష్ మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి ప్రణాళిక ప్రకారం ఆయా శాఖల అధికారులు ఆలోచించి సరైన నిర్ణయంతో ప్రతిపాదనలు తయారు చేసే పంపాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారి కచ్చితంగా ప్రణాళిక ప్లాన్ ను తయారు చేయాలన్నారు. అభివృద్ధి ధ్యేయంగా ముందుకు నడిపించడం కోసం కూటమి ప్రభుత్వం ఈ రోజు ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. హెల్త్, విద్య, స్త్రీ శిశు సంక్షేమం, ఉపాధి హామీ, పి ఆర్, ఆర్డబ్ల్యూఎస్, వెలుగు,తదితర శాఖల అధికారులు పక్కా ప్రకణాలికతో నివేదికలను తయారు చేసి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నంచర్ల నరసింహులు, చిప్పగిరి సర్పంచ్ గోవిందరాజులు, డేగల హాల్ సర్పంచ్ నీలకంఠ, నేమకల్లు సర్పంచ్ ప్రేమ్ కుమార్, డాక్టర్ అఫ్రోజ్ జహాన్, విద్యాధికారి సావిత్రమ్మ, ఐసిడిఎస్.సూపర్వైజర్ ప్రసన్న, ఏపీ ఓ జుబేర్ అహ్మద్, హౌసింగ్ ఏఈ భవ్య,పంచాయతీ కార్యదర్శులు సురేంద్రనాథ్ , నరసింహులు, సుధీర్, నాయక్, తో పాటు ఆయా గ్రామాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో

# ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**మహానంది నవంబర్ 14 సూర్య న్యూస్:** నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహానంది మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య




అన్నారు.మహానంది మండల కేంద్రం ఎం. తిమ్మాపురం గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కే లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం జరిపారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం విశేషమని అన్నారు. అన్ని సామాజిక వర్గాల పిల్లలందరికీ సమాన విద్య అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు.పిల్లల అభ్యాసం, వారి సమగ్ర అభివృద్ధికి మోడల్ స్కూల్ మంచి గుణాత్మక విద్యతో పాటు,వివిధ కార్యక్రమాలు అందిస్తోందని తెలిపారు. పిల్లలకు పౌష్టికాహారం, వ్యక్తిగత శ్రద్ధ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచుతూ,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలని సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులు అని పేర్కొంటూ, పిల్లలు బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. మండలాల్లోని మహానందీశ్వర స్కూల్, అబ్బీపురం అంగన్వాడి కేంద్రం టూ లో భారత మోదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన జయంతి సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలల దినోత్సవం జరుపుకున్నారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పలు పాఠశాలల్లో దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పీర్ భాష, కృష్ణమూర్తి, నీలం వెంకటేశ్వర్లు, సలీం, సర్వయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్త చంద్ర లీల, మహానందీశ్వర స్కూల్ హెచ్ఎం హరిబాబు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కురువల కమ్యూనిటీ హాల్ కొరకు స్థలాన్ని కేటాయించాలని

# ఆదోని సబ్ కలెక్టర్కు వినతి

**హొళగుంద నవంబర్ 14 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని మదాసి / మదారి కురువ సంఘం నాయకులు మంగళవారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు వినతి





పత్రం అందిస్తూ హొళగుంద గ్రామశివారులోని కద్లేమాగి రస్తాకు వెళ్ల రహదారిలోని సర్వే నెంబర్ 373 లో 0.30 (ముప్పై సెంట్లు) లో గత 7 సంవత్స రాలుగా అనుభవంలో ఉంటున్నా మనీ,కురువ సంఘా నికి సంబం ధించిన అన్ని కార్యక్రమాలు ఈ స్థలములోనే చేసుకుంటామని ఈ భూమిని మదాసి కురువ సంఘం సభ్యులు తరపున కనకదాసు ఆశ్ర మము, కమ్యూనిటీ హాల్ నిర్మించ దానికి ఈ భూమిపై సర్వహక్కులు మదాసి /మదారి కురువ సంఘానికి వర్తించే విధంగా పట్టా మంజూరు చేయాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ కు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో మదాసి మదారి కురువ సంఘం తాలూకా ప్రధాన కార్యదర్శి పెద్దహ్యాట మల్లయ్య, కనక శ్రీ యూత్ నాయకుడు ఎస్కే.గిరి,మదాసి కురువ సంఘం మండల కన్వీనర్ కురువ పంపాపతి, కురువ యూత్ మండలం యూత్ నాయకుడు శివబసవ,పత్తికొండ కురువ సంఘం నాయకుడు శంకర్,నాగేంద్ర, నరసారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులందరికీ శుభాకాంక్షలు తెలిపిన

# హెడ్మాస్టర్ మరియు స్కూల్ చైర్మన్ బసవరాజ్



**కౌతాళం నవంబర్ 14 సూర్య న్యూస్ :** జిల్లా పరిషత్ పాఠశాల యందు జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.హెడ్మాస్టర్ మరియు చైర్మన్ మాట్లాడుతూ పిల్లలకు మేలు చేసిన అది మొత్తం సమాజానికి చేసినట్లే. పిల్లలు ఆరోగ్యంగా ఉండాలని ఆ భగవంతుని కోరుతున్నానని మీకు ముందు భవిష్యత్ చాలా బాగుంటుందని నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని హెడ్మాస్టర్ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# జర్నలిస్టుల సమస్యలపై పోరాటం

**వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలి...మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు APWJU ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్**

**అనంతపురం సెప్టెంబర్ 14 సూర్య న్యూస్** రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తామని జర్నలిస్టులకు కనీస సౌకర్యాలు ఇళ్లపట్టాలు ఇల్లు నిర్మించి ఇవ్వాలని పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ రాబోవు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని జర్నలిస్టులందరూ సహకరించాలని మచ్చా రామలింగారెడ్డి APWJU రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపునిచ్చారు.అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ నందు APWJU ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి పాల్గొని లాంచనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకి రవి ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో విజయరాజు, జానీ, షాకీర్, లోకరాజు, సాయినాథ్ రెడ్డి, ఇతర జర్నలిస్టుల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథి రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు వెంటనే మంజూరు చేయాలని ఇందుకోసం కొత్త జీవోను విడుదల చేయాలని నిబంధనలు సడలించి యూట్యూబ్ ఛానల్స్ చిన్న పత్రికలు అందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని సీనియర్ జర్నలిస్టులు జర్నలిస్టులకు ఇవ్వాలని కోరారు.అన్ని కులాల మాదిరిగానే జర్నలిస్టులను






ప్రత్యేకంగా గుర్తించి జర్నలిస్టులకు ప్రత్యేక కార్పొరేషన్ను ఏర్పాటు చేసి జర్నలిస్టు కుటుంబాలకు, పిల్లలకు ఉన్నత చదువులకు ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు మహిళలకు లోన్ల సౌకర్యం కల్పించాలని కోరారు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి జర్నలిస్టులకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు జీవో విడుదల చేయాలని అన్నారు.వర్కింగ్ జర్నలిస్టు పిల్లలందరికీ అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఉచిత విద్యను అన్ని కార్పరేట్ స్కూల్లో అందజేయాలని ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక జీవో విడుదల చేయాలని మచ్చా రామలింగారెడ్డి డిమాండ్ చేశారు.రాష్ట్రంలో జర్నలిస్టుల ఐక్యంగా జర్నలిస్టుల సమస్యల కోసం అందర్నీ కలుపుకొని పోరాటం కొనసాగిస్తామని జర్నలి స్టులందరూ సహకరించాలని మచ్చా కోరారు.అనంతపురం జిల్లాలో వచ్చే నెల మొదటి వారంలో సభ్యత్వ నమోదు అనంతరం జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీకి ఎన్నికలు నిర్వహించి నూతనంగా కమిటీని ఏర్పాటు చేస్తామని మచ్చా అన్నారు.సమావేశ అనంతరం జర్నలిస్టులకు సభ్యత్వం రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అందజేశారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రాజు, రమేష్, జి.శ్రీధర్, మొహమ్మద్ రఫీ, త్యాగరాజు, తిరుపతయ్య దినేష్, ఉపేంద్ర, విజయ్, సాయికుమార్, జె.నాగరాజు, జి.రాము పెద్ద ఎత్తున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు చిన్న పత్రికలు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విజృంభిస్తున్న డెంగ్యూ జ్వరం

# ఇద్దరు చిన్నారులు మృతి

**రాయదుర్గం నవంబర్ 14సూర్య న్యూస్** మండలంలోని కాశీపురం గ్రామంలో డెంగ్యూ జ్వరం మహమ్మారి తో ఇద్దరు చిన్నారులు బలి మరో ఇద్దరు చిన్నారులు ఆసుపత్రిలో






ప్రాణాలతో కొట్టుమిట్టు లాడుతు న్నారు. గ్రామంలో అపరిశుభ్రత నెలకొనడంతో విష జ్వరాలతో చిన్నారులు వృద్ధులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని జీవించాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే గ్రామంలో వైద్యాధికారులు రోగాలపై అవగాహన కల్పించ లేకపోవడం వల్లే ఈ దుస్థితి నెలకొందని గ్రామ ప్రజలు ఆరపిస్తున్నారు. గ్రామంలో పాలకవర్గం పారిశు ధ్యం పనులు చేయకపోవడం వల్ల మురుగునీరు నిల్వ ఉండి దోమలు అధికం కావడంతో విష జ్వరాలు ప్రబులుతున్నాయి. ఈ నేపథ్యంలో గత వారం రోజుల కిందట కావలి గౌతమ్ అనే విద్యార్థి ప్రాణాలతో కొట్టుమిట్టలాడుతూ అపర్ణ హస్తము కోసం ఎదురు చూస్తూ అపర్ణాస్తం అందించిన చివరికి. గురువారం తెల్లవారుజామున మృత్యువాత పడ్డాడు. ప్రాణాలు కోల్పోయాడు మృతుడి అక్క నవ్య శ్రీ బళ్ళారి ఆసుపత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాలాడుతుంది దీంతోపాటు గత వారం రోజుల కిందట అవినాష్ అనే చిన్నారి నిమోనియా డెంగ్యూ బారినపడి మృతి చెందినట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పారిశుధ్యం పాటిస్తూ ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత ప్రతి అధికారుల. వైద్యాధికారులపై ఉందని గ్రామస్తులు కోరుతున్నారు.

# తూర్పు గోదావరి జిల్లాలో వైసీపీకి భారీ షాక్

**నిడదవోలు/కొవ్వూరు తాళ్ళపూడి నవంబర్ 14 సూర్య న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలోని వైసీపీకి భారీ షాక్ తగిలింది నిడదవోలుకి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, మరియు వైసీపీ



మాజీ సలహాదారు ఎస్.రాజీవ్ కృష్ణ ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరడంతో రాజీవ్ కృష్ణతో పాటు టీడీపీలో చేరిన పలువురు ఎంపీటీసీలు, జడ్పీటీసీలు మరియు సర్పంచులు వాళ్ళకి పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మంత్రి నారా మాట్లాడుతో కూటమి ప్రభుత్వ సమర్థ పాలనలో భాగస్వామ్యమయ్యేందుకు పలువురు వైసీపీ నేతలు టీడీపీలో చేరుతున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో వైసీపీకి బిగ్ షాక్ తలిగింది. ప్రముఖ పారిశ్రామికవేత్త, వైకాపా ప్రభుత్వంలో మాజీ సలహాదారుగా పనిచేసిన ఎస్.రాజీవ్ కృష్ణ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు రెండు రోజుల క్రితం ఆయన వైసీపీకి రాజీనామా చేశారు 2014 ఎన్నికల్లో నిడదవోలు నియోజకవర్గం నుంచి వైసీపీ తరపున పోటీ చేశారు రాజీవ్ కృష్ణతో పాటు చాగల్లు జడ్పీటీసీ విజయదుర్గా శ్రీనివాస్, నిడదవోలు జడ్పీటీసీ కొయ్యా సూర్యారావు, కొవ్వూరు జడ్పీటీసీ బొంత వెంకటలక్ష్మి, ధర్మవరం ఎంపీటీసీ జొన్నకూటి కోమలి, తాళ్లపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, తాళ్లపూడి సర్పంచ్ నక్కా చిట్టిబాబు, దొమ్మేరు సొసైటీ మాజీ అధ్యక్షులు గారపాటి వెంకటకృష్ణ, ధర్మవరం సొసైటీ మాజీ అధ్యక్షులు ముళ్లపూడి కాశీవరప్రసాద్ మొదలకు కీలక నేతలు చేరడంతో వైసీపీకి బిగ్ షాక్ తలిగింది అని తెలిపారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే

# ఉద్యమాలు తప్పవు- సిపిఎం

**రాయదుర్గం నవంబర్ 14 సూర్య న్యూస్** రైతులు, ప్రజల పాలిట ఉరితాళ్ళుగా మారనున్న విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగింపు ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని సిపిఎం జిల్లా కమిటీ



సభ్యులు బి మల్లికార్జున డిమాండ్ చేశారు.గురువారం ప్రజా సమస్యలపై తాసిల్దార్ కార్యాలయం ముందు గంటపాటు ధర్నా నిర్వహించారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని పలుజిల్లాలలో ప్రభుత్వ కార్యాలయాలకు ముందుగా ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అనంతరం చిన్న, మధ్యతరగతి వ్యాపార సంస్థలతో సహా అందరికీ స్మార్ట్ మీటర్లు బిగిసెందుకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని. నివాస గృహాలకు సైతం మీటర్లు పెట్టడానికి సన్నాహాలు చేస్తున్నారని. రైతు వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించడం కొనసాగిస్తున్నారని తెలిపారు. వైసిపి ప్రభుత్వం పంపుసెట్లకు మీటర్లు బిగించడాన్ని ప్రతిపక్షంలో ఉండగా తెలుగుదేశం, జనసేన పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయని, ఆ సమయంలో ఆ నేతలు మీటర్లు పగలగొట్టాలని రైతులకు, ప్రజలకు పిలుపునిచ్చారని విమర్శించారు వేలాది కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడి దేశంలో పారిశ్రామికవేత్తలతో పారిశ్రామికవేత్తలతో ఒప్పందాలు చేసుకొని మీటర్లు పెడుతున్నారని నాడు ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఉన్న పార్టీలు ఆరోపించాయని తెలిపారు. నేడు కూటమి ప్రభుత్వం మాట తప్పి మీటర్ల ఒప్పందాలను కొనసాగిస్తూ ప్రతి కనెక్షన్‌కు స్మార్ట్ మీటర్ పెట్టడం నమ్మకద్రోహమేనని ,ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల వల్ల ప్రజలందరిపై భారం పెరుగుతుందని, ఈ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు బిగించుకోవలసి వస్తే ముందుగానే డబ్బు చెల్లించి రీఛార్జ్ చేయించుకోవాల్సి వస్తుందని. బ్యాలెన్స్ పూర్తి కాగానే విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని. దీనివల్ల పేదలకు అంధకారమే మిగులుతుందని మండిపడ్డారు.మరోవైపు ప్రతి మీటర్ కు వ్యయం 96 నెలల పాటు వాయిదాల పద్ధతిలో వేలాదిరూపాయలు వినియోగదారుల నుండే వసూలు చేస్తారన్నారు మరోవైపు విద్యుత్ అధికంగా వినియోగించే రాత్రి వేళల్లో అధిక రేట్లు వసూలు చేయటం నడ్డి విరిచే భారం. వ్యవసాయ ఉచిత విద్యుత్తుకు ఎసరపెట్టేందుకే పంపు సెట్లకు మీటర్లు బిగిస్తున్నారు. ఏ భారం ఉండదని పైకి చెప్తున్నా ప్రయివేటు విద్యుత్ ఉత్పత్తిదారులకు దోచిపెడుతూ, ప్రజలపై భారాలు వేసేందుకు, ఉచిత విద్యుత్ ను దశలవారీగా తొలగించడానికి ఈ స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకువచ్చారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ ఆదేశాలకు లొంగిపోయి నాడు వైసిపి, నేడు తెలుగుదేశం, జనసేన పార్టీలు ఈ మీటర్లను కొనసాగించడాన్ని వ్యతిరేకించాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు, తిమ్మరాజు, శివ, తిప్పేస్వామి, ఓబులేష్, రమేష్, కృష్ణ నాయక్, సీనియర్ నాయకులు నాగరాజు, శంకర్ , నాగ, బోయ ఆంజనేయులు , ఉమేష్ మరియు నాయకులు ఆంజనేయులు, మల్లికార్జున, రామాంజనేయులు, చాకలి రామాంజనేయులు, బాబు, ఎం రామాంజనేయులు, ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సభ్యులు వలి, అనిల్, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఛలోఢిల్లీ పార్లమెంట్ మార్చ్ జయప్రదం చేయండి...పి ఎస్ యు

**కర్నూలు నవంబర్ 14సూర్య న్యూస్** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా,నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అధిక ధరలు తగ్గించాలని పేదరికం నిర్మూలించాలని కోరుతూ రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ,ఆర్ ఎస్ పి మరియు పి ఎస్ యు విద్యార్థి సంఘం సెంట్రల్ కమిటీల ఆధ్వర్యంలో నవంబర్ 28 వ తేది దేశ రాజధాని ఢిల్లీలో జరుగు పార్లమెంటు మార్చ్ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరుతూ కర్నూల్ పట్టణంలోని మాస్టర్ మైండ్ కళాశాలలో పోస్టర్ విడుదల చేయడం జరిగింది.అనంతరం పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర జిల్లా అధ్యక్షులు కార్యదర్శి లు అయ్యన్న సురేష్ మాట్లాడుతూ 2014లో మేకింగ్ ఇండియా మేడ్ ఇన్ ఇండియా అనిచెప్పి దేశంలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు కల్పించి పేదరికానీ నిర్మూలన చేస్తామని, నియంత్రించి పేదలకు అందుబాటులోకి తెస్తామని ఇస్తామ ని హామీ ఇవ్వడం జరిగింది అన్నారు.అధికారం చేపట్టిన 10 సంవత్సరాలు పూర్తి అయినా ఉద్యోగ కల్పనకోసం ఇచ్చిన




హామీలు ఏ ఒక్కటీ అమలు చేయకపోగా వున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి లక్షలాది మంది ఉద్యోగులను రోడ్డున పడే విధంగా చేయడం అన్యాయం అన్నారు.ప్రభుత్వ లెక్కల గణాంకాల ప్రకారం దేశంలో గతంలో ఎన్నడూ లేనంతగా 23.7% నిరుద్యోగులు ఉన్నారని తెలిపారు.వీటి పైన స్పందించాల్సిన మోడీ ప్రభుత్వం నోరు మెదపక పోవడం దారుణ అన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వివిధ పరిశ్రమల అభివృద్ధి కోసంగాని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పనకు కానీ కేంద్ర బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించకపోవడం అన్యాయంఅన్నారు.దీని వలన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక దేశంలో నిరుద్యోగ యువకులు తప్పుదోవ పట్టి అనేక అసాంఘిక కార్యక్రమాలకు బానిసలు అవుతూ తమ యొక్క జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పై వత్తిడి తెచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పన కోసం, ధరలు నియంత్రణ కోసం, పేదరిక నిర్మూలన కోసం జరుగు పార్లమెంటు మార్చు కార్యక్రమం లో నిరుద్యోగ యువత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గణేష్, సురేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 15 నవంబర్, 2024

# ప్రయివేట్ పాఠశాల నిర్వహణపై చర్యలు చేపట్టారా-ఏఐఎస్ఎఫ్

**ఎంఈఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు**

**రాయదుర్గం నవంబర్ 14 సూర్య న్యూస్:** ప్రైవేట్ పాఠశాల నిర్వాహకులు తరగతులను రేకుల షెడ్ లో తరగతులు నిర్వహించడం తగదంటూ వెంటనే తగు చర్యలు చేపట్టి





విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనతో విద్యాబోధన చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం రాయదుర్గం పట్టణం లోని విద్యాధికారి కార్యాలయం ముందు ఏఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ. ప్రైవేట్ పాఠశాల నిర్వహణ అధ్వాన స్థితికి చేరిందన్నారు. పాఠశాలల్లో ట్యూషన్స్ నిర్వహిస్తూ ఫీజులు దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. మౌలిక సదుపాయాల్లో భాగంగా విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ లేకుండా ఆట స్థలం లేకుండా అర్హత కలిగినటువంటి అధ్యాపకులు లేకుండా పాఠశాలలను నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విద్యాశాఖ అధికారి స్పందించి రేకుల షెడ్లలో పాఠశాలలు నిర్వహిస్తూ ఫీజుల దోపిడీ చేస్తూ మౌలికసదుపాయాలు లేకుండా పాఠశాల నిర్వహిస్తున్న పాఠశాలలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. సక్రమమైన మౌలిక సదుపాలతో విద్యాబోధన చేయకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆ పాఠశాలలో ప్రత్యక్ష ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు శశికుమార్ తాలూకా ఉపా అధ్యక్షుడు రాజు. నాయకులు భాను మున్నా రాజేష్ తరుణ్ షాంబు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

**ఒకరి మృతి,ఇద్దరికి తీవ్ర గాయాలు**

**జగ్గయ్యపేట నవంబర్14 సూర్యన్యూస్** పట్టణ సమీప.లోని 65 వ నెంబర్ జాతీయ రహదారిపై షేర్ మహ్మద్ పేట (ఆటోనగర్) వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం



జరిగింది. ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా ఇద్దరు తీవ్ర గాయాలు పాలయినారు. కోదాడ నుండి విజయవాడ వైపు వెళుతున్న బైక్ ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. పెనుగంచిప్రోలు మండలం అనిగండ్ల పాడు గ్రామానికి చెందిన పాపట్ల యేసు రాజు(22), కేసర చందు(25), దోసపాటి భిక్షలు (35) బైక్ మీద వెళుతుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా దోసపాటి భిక్షాలు మృతి చెందాడు. యేసు రాజు, కేసరి చందులకు తీవ్ర గాయాలు అవటంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఒకే బడి-ఒకే గది

**1నుండి 5వ తరగతి వరకు చదువులు**

**నూతన భవనం ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక కో కన్వీనర్'కర్జ వైకుమార్**

**పాడేరు నవంబర్ 14సూర్య న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా,పెదబయలు మండలం, మారుమూల లింగేటి పంచాయతీ, మగ్గంవీధి గ్రామానికి చెందిన పాఠశాల



పరిధిలో సుమారు చుట్టుపక్కల 7 గ్రామాల విద్యార్థులు ఈ పాఠశాలకు వచ్చి విద్య అభ్యసిస్తున్నారనీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కో కన్వీనర్'కర్జ. వైకుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూఈ గ్రామంలో ఇదివరకు ఒక భవనం ఉండేదనీ ఆ భవనం పూర్తిగా శిథిలవ్యవస్థకు చేరి పూర్తిగా నిరుపయోగంగా మారి మరుగున పడిందని, ప్రస్తుతం ప్రత్యామ్నాయంతో ఒకే తరగతి గది మిగిలి ఉందనీ, ఈ బిల్డింగ్ పురతమైనదని, ప్రస్తుతం ఉన్న ఒక దగిలోనే ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు సుమారు 60 నుండి 70 మంది పిల్లలకు విద్యా బోధన సాగిస్తున్నారని, ఒకే గదిలో ఇన్ని తరగతుల విద్యార్థులకు విద్యాబోధన చేయడం మంచిదా అని అధికార్లకు ప్రశ్నించారు, ముఖ్యంగా విద్యార్థులు నేర్చుకొనే విధానం లో కన్ఫ్యూజన్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటుందనీ, చాలా దారుణమైన పరిస్థితినెలకొందని ,ఈ పంచాయతీ పరిధిలో ఒకే ఒక ఎంపీపీ స్కూల్ ఉండడం వలన అదేవిధంగా కొన్ని గ్రామాలకు బడి లేకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న విద్యార్థులందరూ ఈ పాఠశాలకు వచ్చి విద్య నేర్చుకునే పరిస్థితి ఏర్పడుతుందనీ, అయితే ఒకే భవనం కావడంతో విద్యార్థులు కూర్చోడానికి సరిపడకపోవడంతో చాలామంది విద్యార్థులు స్కూలుకు రాకపోవడానికి కారణం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బడికి వెళ్లకపోవడానికి గల కారణాలు చూస్తే సరైన పద్ధతిలో తల్లిదండ్రులు గైడ్ చెయ్యకపోవడం ఒకటైతే, మరొక ముఖ్యమైన కారణం ఏంటంటే విద్యార్థికి సరియైన పాఠశాల వాతావరణం లేకపోవడం వలన విద్యార్థులు బడికి దూరమయ్యే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంటాయని అన్నారు. ప్రతి సంవత్సరం ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నప్పటికీ పరిస్థితులనుకూలంగా నూతన భవనం ఏర్పాటు చేయడంలో స్పష్టంగా విఫలమవుతున్నారని, కనీసం పట్టించుకునే పరిస్థితులలో పాఠశాల యాజమాన్యం గాని, మండల విద్యాశాఖ అధికారి గాని ఉన్నారని తేటతెల్లమవుతుందనీ అన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి విద్యార్థుల పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని సంబంధించిన అధికారులు వీటిపై దృష్టిసరించి తక్షణమే నూతన భవనం ఏర్పాటు చేయాలని ,ఈ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, తల్లిదండ్రులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

# విద్యార్థి దశలో గ్రంథాలయాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి

**కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు నవంబరు 14 సూర్య న్యూస్ :** గ్రంథాలయాలు విద్యార్థి దశలో ప్రముఖ పాత్ర పోషిస్తాయని కర్నూలు







పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు పేర్కొన్నారు. గురువారం స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న "57వ జాతీయ వారోత్సవాల"ను నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో "57వ జాతీయ వారోత్సవాలను" ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గ్రంథాలయాలు అనేవి విద్యార్థి జీవితంలో ప్రముఖ పోషిస్తాయన్నారు. గ్రంథాలయాల ద్వారా విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం అవ్వడంతో పాటు సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో గ్రంథాలయాలను అభివృద్ధి చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఢిల్లీ పార్లమెంటులో కూడా ఒక పెద్ద గ్రంథాలయం ఉందని ఎంపి గా ఎన్నికైన తరువాత అక్కడి గ్రంథాలయంలో కూడా సభ్య త్వం తీసుకోవడం జరిగిందని దాని ద్వారా భారతదేశంలో ఏ సంఘటన జరిగిన సదరు సమాచారాన్ని మొబైల్ కు సందేశం రావడం జరుగుతుందని ఇది కేవలం ఒక గ్రంథాలయానికే సాధ్యం అన్నారు. కర్నూలు పరిధిలో ఉన్న గ్రామాల్లో కూడా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని వాటి ద్వారా విద్యార్థులకు విద్య పట్ల చైతన్యం కలిగి వలసలను కూడా నివారించే అవకాశం ఉంటుందన్నారు. అంతకుముందు గ్రంథాలయంలోని ఉన్న సరస్వతీ దేవి విగ్రహానికి పూలమాల వేసి, జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, గ్రంథాలయ పితామ హుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జిల్లా కేం ద్ర గ్రంథాలయం నుండి కొండారెడ్డి బురుజు వరకు ఏర్పాటు చేసిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సెక్రటరీ కె.ప్రకాష్, మాజీ గ్రంథాలయ ఛైర్మన్లు కె.చంద్రశేఖర కల్యార, కె.జి.గంగాధర రెడ్డి, ఉప గ్రంథాలయ అధికారి పెద్దక్క, గ్రంథాలయ సిబ్బంది రాజు, శ్రీనివాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిసి వరుణ్‌కు ఘనస్వాగతం పలికిన
# జన సైనికులు

**పామిడి నవంబర్ 14 సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పదవులు కచ్చితంగా జనసేన పార్టీ లో కష్టపడిన వారికి గుర్తింపునిస్తానని చెప్పిన సంగతి తెలిసినది



అందులో భాగంగానే ఉమ్మడి అంతపురం జిల్లా తరుపున పిసి వరుణ్ కి ఆహ్వాన చైర్మన్ వచ్చినందుకు పామిడి పట్టణంలో ఉన్నటువంటి జన సైనికులు టీ సి వరుణ్ కు ఘన స్వాగతం పలికారు ముందుగా పట్టణంలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి టిసి వరుణ్ పూలమాలలు వేశారు అనంతరం అహుడ చైర్మన్ టిసి వరుణ్ గుంతకల్ నియోజకవర్గం ఇన్చార్జ్ మణికంఠ మాట్లాడుతూ జనసేన పార్టీలో కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని నమ్మకంతోనే పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు ఏమాత్రం పదవులు ఆశించకుండా పార్టీ కోసం నిష్పక్షపాతంగా పని చేసాం కాబట్టే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్కళ్యాణ్ గుర్తించి పదవి ఇవ్వటం చాలా సంతోషంగా ఉంది ఎందుకంటే కూటమి ప్రభుత్వంలో ఉన్న జనసేన పార్టీ నాయకులకు నాతోపాటు చాలామందికి పదవులు రావడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు పార్టీ కోసం ఎవరైనా పని చేస్తే కచ్చితంగా గుర్తింపు ఉంటుందని నిదర్శనం నా కుటుంబమేనని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గం ఇంచార్జ్ మణికంఠ ,పామిడి మండల కన్వీనర్ ధనుంజయ, వేణుగోపాల్ ,లాల్ స్వామి ,కొట్టాల సూరి , శర్మస్ ,రా మాంజనేయులు,జగదీష్ ,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలలో కుక్ పోస్టు ఇంటర్వ్యూ కు
# సబ్ కలెక్టర్ కార్యాలయంలో పోటెత్తిన అభ్యర్థులు






**పాడేరు నవంబర్ 14సూర్య న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా లో 11మండలాల పరిదిలో గల కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇదివరకు ఖాళీ అయిన కుక్ పోస్టు భర్తీకి ఇదివరకు అధికార్లు నోటిఫికేషన్ జారీ చేసిన విషయం పాఠకులకు తెలిసిందే...దరఖాస్తు చేసుకున్న మహిళ అభ్యర్థులకు ఇంటర్వ్యూ లకు హాజరు కావాలని అధికార్లు పిలుపు మేరకు గురువారం ఉదయం పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధిక సంఖ్యలో అభ్యర్థులు రావడం తో ఆశ్చర్యానికి గురి కావాల్సి వచ్చింది.. అంటే నిరుద్యోగ సమస్య ఎంతుందో దీని బట్టి అర్థం అవుతుంది. తున్న చిన్న చిన్న పోస్టుల లైన ఎలాగైనా సాధించాలనే తపనతో కుక్ పోస్టు కి డిగ్రీ చదివిన యువతి లు హాజరు కావడం విశేషం.

# పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

**నిత్యావసర సరుకుల ధరలను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించాలి :సిపిఎం**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 14 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గం సిపిఎం పోరు భాగంగా వత్సవాయి మండల తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు కి వినతి పత్రం ఇస్తూ ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు



సిహెచ్ హనుమంత రావు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచవమంటూనే ట్రూ ఆప్ చార్జీల పేరుతో 17000 కోట్ల రూపాయలను ప్రజలపై మోయలేని బారాలను వేస్తున్నారని, అధిక ధరల నిరుద్యోగం మహిళలు, పిల్లలు, దళితులపై, అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆచూకీ కనపడన ఆడపిల్లల సంఖ్య పెరుగుతుందని గత ప్రభుత్వానికి భిన్నమైన పాలన అందిస్తామని కూటమి వాగ్దానాలు అమల్లోకి రాలేదని ఇసుక, మద్యం మాఫియాలు చెలరేగిపోతున్నాయని మహిళలు పిల్లలపై విచ్చలవిడిగా దాడులు అత్యాచారాలు వేధింపులు జరగటం పరిపాటయిందని ఘటన ఘటనలు జరిగినప్పుడు పాలకులు హడావిడి చేసి ప్రచారం పొంది తర్వాత పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఇటువంటివి జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు మండల కార్యదర్శి బి.రాము మాట్లాడుతూ కూరగాయలు నిత్యావసరదారులు ఆకాశాన్ని అంటుతున్నాయని చింతపండు, పప్పు, ఉల్లిపాయలు, నూనె ధరల సామాన్యులు కొనే పరిస్థితి లేదని ధరల అదుపులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు సరసమైన ధరలకు అందించాలని. రాష్ట్రం నిరుద్యోగ యువత ఒక ప్రత్యేక డీఎస్సీ ని ప్రకటించాలని పెండింగ్లో ఉన్న పోలీస్ రిక్రూట్మెంట్ ని వెంటనే భర్తీ చేయాలని, గ్రూప్ 1 గ్రూప్ 2 పోస్టులు కూడా భర్తీ చేయాలని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వం లోనే కొనసాగించి కార్మికుల్ని విశాఖ స్టీల్ పాయింట్ పై ఆధారపడి పని చేస్తున్న లక్ష మంది కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్రానికి మణిహారంగా ఉన్న విశాఖ స్టీల్ ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని లింగాల వద్ద మున్నేరకావేజ్ బ్రిడ్జి అకాల వరదలకు ధ్వంసం అయిందని ప్రజల రాకపోకలకు తీవ్రమైన అంతరాయం కలుగుతుందని అంతర్ రాష్ట్ర రహదారిగా ఉన్న బ్రిడ్జిని ప్రభుత్వం వెంటనే నూతన బ్రిడ్జిని నిర్మించాలని డిమాండ్ చేశారు మండల కమిటీ సభ్యులు టి.రమేష్ మాట్లాడుతూ అకాల వర్షాలతో మిర్చి వరి పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందించాలని పోలంపల్లి డ్యాం పూర్తిస్థాయిలో నిర్మాణం నిర్మాణం పూర్తి చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కే కొండయ్య, కే.వెంకటేశ్వర్లు, కే.పటేల్ టి.రాంబాబు పి.కోటేశ్వరరావు జి వెంకటేశ్వర్లు సుదర్శన్ రతన్ బాబు పుల్లయ్య రాంబాబు. వెంకటి వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు సంచారజాతుల కులస్తులకు...
# ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా నిర్వహించిన సిపిఎం

**పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపివేయాలి..అధిక ధరలను తగ్గించి మహిళలు పిల్లలు దళితులపై అత్యాచారాలను అరికట్టాలి**

**ఉపాధి అవకాశాలను కల్పించాలి అని సిపిఎం మండల కమిటీ విజ్ఞప్తి చేసింది**

**బుక్కరాయసముద్రం నవంబర్ 14 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నా సిపిఎం మండల కమిటీ సభ్యులు సి నాగేంద్ర అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ నల్లప్ప హాజరయ్యారు ఈ సందర్భంగా మండల కమిటీ వారు మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు మహిళలు బాలికలు దళితులపై జరుగుతున్న అత్యాచారాలు దాడులు నిరుద్యోగం జమిలీ ఎన్నికల ప్రమాదంపై నవంబర్ 8 నుండి 13 వరకు సిపిఎం ఆధ్వర్యంలో ప్రజాపోరు ప్రచార క్యాంపెయిన్ నిర్వహించాము తెలిపారు అదేవిధంగా విద్యుత్తు చార్జీలు పెంచబోమంటూనే ట్రూఅప్ ఛార్జీల పేరుతో 20 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేయడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి పగులగొట్టాలని పిలుపునిచ్చి ఇప్పుడు స్మార్ట్ మీటర్లు బిగించడం సరికాదని తక్షణం స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ఉపసంహరించుకోవాలినీ అలాగే కూరగాయలు నిత్యవసర వస్తువులు వంట నూనెల ధరలు ఆకాశాన్నంటాయి





అని 57 నెలల్లో ఎన్నడూ లేనంతగా ఈ వారంలో నిత్యావసర సరుకుల ధరలు పెరిగినట్లు కేంద్ర ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి అలాగే రాష్ట్రంలో మహిళల పిల్లలపై దళితులపై అత్యాచారాలను రోజురోజుకు పెరుగుతున్నాయని మరియు మండలంలోని పంచాయితీ కార్మికులకు ఏళ్ల తరబడి పని చేస్తున్నప్పటికీ వారి కంటూ ఒక ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయలేదు ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ పంచాయతీ కార్మికులను ఇళ్ల స్థలాలు మాత్రం రావడం లేదని ఇప్పటికైనా ప్రత్యేకంగా ఒక కాలనీ ఏర్పాటు చేయాలని కోరారు పందుల పెంపకం ద్వారా జీవనం పొందుతున్న పేదలకు సంచార జాతులకు చెందిన పూసల, ఎరుకల, వంశ రాజుల మొండి తదితర కులాలకు చెందిన పేదలకు కేటాయించిన ప్రభుత్వ ఇళ్ళ కాలనీల్లో ఇండ్ల నిర్మాణానికి అయ్యేఖర్చు ప్రభుత్వమే భరించి పూర్తి చేయించి రోడ్లు మంచినీరు విద్యుత్, వీధిలైట్లు, డ్రైయిన్లు, అంగన్వాడి కేంద్రాలు ఇతర మౌలిక వసతులు కల్పించాలని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్.కుల్లాయప్ప సీనియర్ నాయకులు వి.శివారెడ్డి రైతు సంఘం మండల కార్యదర్శి డి.శ్రీనివాసులు సిపిఎం మండల నాయకులు సి.నాగేంద్ర నెట్టికంటయ్య, పుల్లయ్య, నాగరాజు,సంజీవరెడ్డి, వెంకట కొండ, చెన్నప్ప, నడిపక్క, సాలమ్మ, ఎర్రకొండప్ప, సుబ్రహ్మణ్యం, అంకాలు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఉపాధ్యాయుడిని సన్మానించిన కమిటీ చైర్మన్

# మొయముద్దీన్ ఉపాధ్యాయులు

**పామిడి నవంబర్ 14 సూర్య న్యూస్ :** పామిడి పట్టణంలో ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి కెమిస్ట్రీ ఉపాధ్యాయుడు రమేష్ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉత్తమ



ఉపాధ్యాయుడిగా ఎంపికైనందుకు విద్యాశాఖ మంత్రి చేతులమీదుగా అవార్డు అందుకున్నారు సంగతి తెలిసినది అందులో భాగంగానే ఆదర్శ పాఠశాలలో పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులు స్కూల్ కమిటీ చైర్మన్ మైముద్దీన్ తల్లిదండ్రుల ఆధ్వర్యంలో సత్కరించడం జరిగింది అనంతరం తోటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాష్ట్రంలోనే గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం ఆదర్శ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది ఎందుకంటే రాష్ట్రంలో మన మండలం ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చుకున్నందుకు ఆదర్శ పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు ఏది ఏమైనా ఇలాంటి ఉపాధ్యాయులు ఉన్నంతవరకు మన విద్యార్థులు రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తుగా పేరు తెచ్చుకోవడం ఖాయం. అనంతరం ఉపాధ్యాయుడు రమేష్ కుమార్ మాట్లాడుతూ నాకు ఇంకా ఈ ఉత్తమ అవార్డు రావడం చాలా సంతోషం కంటే బాధ్యత పెరిగిందన్నారు ఏది ఏమైనా ప్రిన్సిపాల్ అరుణ నాకు అన్ని విధాల సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మెగా జన్ మన్ కార్యక్రమంలో పాల్గొంటున్న గిరిజన బృందం

**పాడేరు నవంబరు 14 సూర్యన్యూస్:** భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా విజయవాడలో ఈ నెల 15 నిర్వహిస్తున్న జన్ మన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు






విడివికే బృందం గురువారం పాడేరులో బయలుదేరి విజయవాడ ప్రయాణ మయ్యారు. దింసా కళాకారులు, లక్క బొమ్మలు తయారీ కళాకారులు, జన్ మన్ కార్యక్రమంలో లబ్ధి పొందిన ఆధార్ లబ్ధిదారులు, గృహ నిర్మాణ లబ్ధిదారులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు పొందిన లబ్ధిదారులు 44 మంది గిరిజనులు జన్ మన్ కార్యక్రమం లో పాల్గొనేందుకు వెళు తున్న సభ్యుల బస్సును ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం.వెంకటేశ్వరరావు, డి ఆర్ డి ఏ పిడి వి. మురళి సంయుక్తంగా గురువారం ఉదయం ఐటీడీఏ కార్యాలయం వద్ద జండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీవో ఎం. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాడేరు ఐటిడిఏ పరిధిలో విడివికేలు నిర్వహిస్తున్న ఉత్పత్తులపై స్టాల్ చేస్తారని చెప్పారు. గిరిజన కళాకారులు దింసా నృత్యం, స్వయం సహాయక బృందం సభ్యులు కోలాటం ప్రదర్శన చేస్తారని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏజెన్సీలో అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ పథకాలపై లబ్ధిదారులతో ముచ్చటిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది అప్పారావు విడివికే సభ్యులు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

### అంగన్వాడీకేంద్రాల్లో చాచా నెహ్రూ

# జన్మదిన వేడుకలు

**జగ్గయ్యపేట నవంబర్ 14 సూర్యన్యూస్** పట్టణంలోని పలు అంగన్వాడీకేంద్రాల్లో చాచా నెహ్రూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక 14వవార్డు 1,2



అంగన్వాడీకేంద్రాల్లో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో సిఐ వెంకటేశ్వర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారు లకు శుభాకాంక్షలు తెలిపి వారికి పలకలు, బలపాలు, పెన్సిల్స్, బిస్కెట్లు అందజేశారు. అలాగే 13వార్డు ఎంపి పిఎస్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు పలకలు, పెన్సిల్స్, ఎరేజర్స్, బిస్కెట్లు అందజేశారు.వాసవీ క్లబ్ కపుల్స్ వ్యవస్థాపకులు కాకరపర్తి సోమేశ్వరరావు ఆధ్వర్యంలో వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షురాలు వాసా నాగమణి, జగ్గయ్యపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బండారు రవికుమార్, క్లబ్ ప్రతినిధులు పెనుగొండ రామకృష్ణ, యన్నాకుల రాంబాబు, సిటీ కేబుల్ యాజమాన్యం పేరూరి కోటేశ్వరరావు, అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీకాంతమ్మ, అనంతలక్ష్మి, ఎంపిపిఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వాగ్దేవి నృత్య నికేతన్ లో

# బాలల దినోత్సవ వేడుకలు

**కాకినాడ బ్యూరో నవంబర్ 14 సూర్య న్యూస్ :** కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో దంత పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమం నోటి పరిశుభ్రత ఒక ఆరోగ్యకరమైన అలవాటు డాక్టర్




అడ్డాలకాకినాడ ఆర్ ఆర్ నగర్ లో గల శ్రీశ్రీ వాగ్దేవి నృత్య నికేతన్ కూచిపూడి నాట్యాలయంలో కాకినాడ ఇండియన్ డెంటల్ అసోసియేషన్ వారిచే ఉచిత దంత పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లుసంస్థ కార్యదర్శి టి తేజేశ్వరరావు తెలిపారు. కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో నృత్య కళాకారులకు దంత పరీక్షలు జరిగాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కాకినాడ ఐడిఏ అధ్యక్షులు సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్ వ్యవస్థాపకులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ నృత్య నికేతన్ చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం వారికి అవగాహన కల్పించారు. టూత్‌పేస్ట్‌తో రోజుకు కనీసం రెండుసార్లు బ్రష్ చేయాలని సూచించారు. దంతాల మధ్య శుభ్రపరచడాన్ని ఇంటర్‌డెంటల్ క్లీనింగ్ అంటారని ఇంటర్నెట్ క్లీనింగ్ చేసే విధానాన్ని తెలిపారు. నోటి పరిశుభ్రత అనేది దంతాలను క్రమం తప్పకుండా రుద్దడం మరియు మంచి పరిశుభ్రత అలవాట్లను అనుసరించడం ద్వారా ఒకరి నోటి కుహరాన్ని శుభ్రంగా మరియు వ్యాధులు మరియు ఇతర సమస్యలు లేకుండా ఉంచడం అని అన్నారు . దంత వ్యాధులు మరియు నోటి దుర్వాసనను నివారించడానికి నోటి పరిశుభ్రతను రోజూ నిర్వహించడం చాలా ముఖ్యం అని తెలిపారు. దంత వ్యాధుల యొక్క అత్యంత సాధారణ రకాలు దంత క్షయం, చిగురువాపు మరియు పీరియాంటైటిస్‌తో సహా చిగుళ్ల వ్యాధులు తెలిపిప్రతీ ఆరు నెలలకు ఒక సారి దంత వైద్యుని సంప్రదించాలని డా అడ్డాల అన్నారు. తల్లిదండ్రులు పిల్లల పైన మీ అభిరుచులను బలవంతంగా రుద్దడం, వేరే పిల్లలతో పోల్చడం మంచిది కాదని అన్నారు. వారిని స్వేచ్ఛ వాతావరణంలో పెంచండి మానసికంగా శారీరకంగా అలసిపోయే లా చేసే పాఠశాలలకు పంపకండి రామాయణం, భగవద్గీత వంటి పుస్తక పఠనం అలవాటు చేయండి అని డాక్టర్ అడ్డాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాట్య చారిని కళ్యాణి, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మండలంలో అందరికీ క్యాన్సర్ పరీక్షలు

### (ఎన్ సి డి 3.0) అనే కార్యక్రమాన్ని ప్రారంభించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ ఏ.పార్వతి మరియు వైద్యాధికారి డాక్టర్ స్వాతి లక్ష్మి

**బుక్కరాయసముద్రం నవంబర్ 14 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని (ఎన్ సి డి 3.0) అనే కార్యక్రమాన్ని బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీ సర్పంచ్ ఏ.పార్వతి వైద్యాధికారి డాక్టర్ స్వాతి లక్ష్మి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు తూ అందరికీ క్యాన్సర్ పరీక్షలు మీ ఇంటి వద్దకే వచ్చి నిర్వహిస్తారని అలాగే వైద్య సిబ్బందితో ప్రతి ఒక్కరు చేయించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా వైద్యాధికారి మాట్లాడుతూ నవంబర్ 14 వ తారీఖున ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి వైద్య సిబ్బంది క్యాన్సర్ స్క్రీనింగ్ రొమ్ము క్యాన్సర్ నోటి క్యాన్సర్ గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ మరియు రక్త పోటు చక్కెర వ్యాధి హిమోగ్లోబిన్ శాతం 30 సంవత్సరములు దాటిన ప్రతి పౌరునికి చేయటం జరుగుతుందని తెలియజేశారు ముఖ్యంగా మహిళలలో







క్యాన్సర్ పై అవగాహన కల్పించి వారికి అవగాహన పెంచాలని తెలిపారు ఈ సర్వే చేసేటప్పుడు ఈ కింది పరికరాలు అంటే వేయింగ్ మిషన్ చేతి చుట్టుకొలత టేపు బీపీ ఆపరేటర్ గ్లూకోమీటర్ మరియు స్ట్రిప్స్ , లాంసెట్స్ , హెచ్ బి స్ట్రిప్స్, చేతులకు వేసుకొని గ్లౌజెస్, టార్చ్, కాటన్, మాస్కులు తప్పనిసరిగా తీసుకువెళ్లి పరీక్షలు నిర్వహించిన తర్వాత వారి సమాచారాన్ని యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు . ఈ సర్వే వారంలో ప్రతి మంగళవారము, శుక్రవారం మరియు గురువారం ఉదయం తప్పక నిర్వహించాలని మహిళ ఆరోగ్య కార్యకర్త, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్, ఆశా కార్యకర్త ఒక టీం లాగా వెళ్లి చేయాలని తెలియజేశారు అలాగే ఈ కార్యక్రమం తో పాటు సాన్స్ అంటే సోషల్ అవేర్నెస్ అండ్ యాక్షన్ టు న్యూట్రలైజ్ న్యుమోనియా కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలని బాల్యం ప్రశాంతంగా ఊపిరి తీసుకోవాలంటే న్యుమోనియా లక్షణాలను వెంటనే గుర్తించి న్యుమోనియా ఐదు సంవత్సరంలలోపు పిల్లలు మరణాలకు అతి ముఖ్యమైన కారణంగా ఉంటుందని ఈ వ్యాధి పైన ప్రత్యేక అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోహన్ రావు, పి హెచ్ ఎన్ చెన్నమ్మ వెంకట లక్ష్మమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ ఫాతిమా, ఎంత అసిస్టెంట్ ధనంజయ, శివానంద, సచివాలయం మహిళ ఆరోగ్య కార్యకర్త ఆదినారాయణమ్మ, ఆశా కార్యకర్తలు వాణి సునీత లక్ష్మీదేవి పాల్గొన్నారు.

### జనసేనా అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వక కలిసిన

## జిసిసి చైర్మన్ కిడారి.శ్రావణ్ కుమార్

**పాడేరు నవంబర్ 14 సూర్య న్యూస్:** గిరిజన సహకార సంస్థ చైర్పర్సన్ గా నియమితులైన కిడారి శ్రావణ్ కుమార్ గురువారం విజయవాడ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్



కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కే ఈ ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, జీసీసీ ని ప్రగతి పథంలో నడిపిస్తానని, గిరిజనులకు మరింత అండగా ఉంటానని, గిరిజనులకు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తానని జీసీసీ ఉత్పతులు అన్ని వర్గాలకు చేరువ చేయడానికి నా వంతు కృషి చేస్తానని, రాష్ట్రంలో 26 జిల్లాలకు జీసీసీ ముడి సరుకులు ఉత్పత్తి చేయడానికి ,జీసీసీ అభివృద్ధి బాటలో నడిపించడానికి నా వంతు కృషి చేస్తానానీ స్పష్టం చేశారు.

## ఉల్లాస్ మండల స్థాయి శిక్షణా శిబిరం

**జగ్గయ్యపేట నవంబర్14 సూర్యన్యూస్** చిల్లకల్లులోని మండల పరిషత్ కార్యాలయంలో ఉల్లాస్ మండల స్థాయి శిక్షణా కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో



మండల పరిషత్ అభివృద్ధి అధికారి నితిన్ మాట్లాడుతూ అనేక కారణాలతో బడికి వెళ్లే వయసులో చదువుకోలేకపోయినా 15 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారంతా అయితే చదవడానికి వ్రాయడానికి అవకాశం కల్పించడం అందరికీ విద్య యొక్క లక్ష్యమన్నారు. డిజిటల్ అక్షరాస్యత నైపుణ్యం,ఆరోగ్య సంరక్షణ మరియు అవగాహన,పిల్లల సంరక్షణ మరియు విద్య మరియు కుటుంబ సంక్షేమ పూర్తి నైపుణ్య అభివృద్ధి, స్థానికంగా ఉపాధిని పొందే ఉద్దేశంతో ప్రాథమిక విద్యను అందించడం ఉల్లాస్ కార్యక్రమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, ఏపిఎం వెంకటేశ్వరావు మరియు సీసీలు వివోఏ లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్టార్ ప్యారడైజ్ హైస్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు

**యాడికి నవంబర్14 సూర్య న్యూస్** మండలంలోని స్టార్ ప్యారడైజ్ హైస్కూల్లో గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి



ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్ నాగేంద్ర మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. నెహ్రూ కు చిన్నపిల్లలు,గులాబీలు ఎంతో ఇష్టమని తెలిపారు. ఆయన జయంతి సందర్భంగా బాలలదినోత్సవాన్నినిర్వహించుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆయా కార్యక్రమాలలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల భవితకు పెద్దలు భాధ్యత వహించాలి

### జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు నవంబర్ 14సూర్య న్యూస్:** పిల్లల భవితకు పెద్దలు భాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ సూచించారు. బుధవారం బాలల దినోత్సవం సందర్భంగా






స్థానిక శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ బాలికల పాటశాలలో నిర్వహించిన నెహ్రూ జన్మ దిన వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల హక్కుల గురించి ఆలోచన చేసి వారిని మంచి పౌరులుగా తీర్చి దిద్దాలన్న దేశ మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రు ఆశయాలకు అనుగుణం గా పిల్లల పట్ల ప్రేమ కలిగి ఉండాలని, వారి భవితకు భాధ్యత వహించాలని కోరారు. పిల్లలకు చదువు కునే హక్కుతో పాటు జీవించే హక్కు, మంచి పరిసరాలు, శుభ్రత కలిగి ఉండే హక్కు ఉంటాయన్నారు. వారి చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా మంచి వాతావరణం, జీవ వైవిధ్యం ఉండేలా చూడాలన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకంటే ఉపాధ్యాయులతోనే ఎక్కువ కాలం గడుపుతారని, వారి భవితకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. వారిలో నాయకత్వ లక్షణాలు కల్పించాలని, వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయాలని సూచించారు. పిల్లలను ఒక ఆస్తిగా, ఒక వనరుగా గుర్తించి వారికి నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నతులుగా తీర్చి దిద్దాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఇంచార్జ్ ఉప సంచాలకులు కుమారి రజని మాట్లాడుతూ గిరి విద్యార్థుల పట్ల ప్రేమతో కలెక్టర్ వారికి బేస్ లైన్ పరీక్ష నిర్వహించి సి,డి గ్రేడుల వారికి ప్రత్యేక శిక్షణను ఇస్తున్నారని, భవిష్యత్తులు వారు ఉన్నత శిఖరాలు అధిరోహించే విధంగా మార్గదర్శి కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని వాటిని సద్వినియోగం చేసులోవాలని కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు మాట్లాడుతూ పిల్లలలో మానసిక ఒత్తిడి పెరిగిందని, ఒత్తిడి లేని చదువుకు అవకాశం కల్పించాలని, ఒత్తిడులను ఎదుర్కొనే విధంగా వారిని తీర్చి దిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అదేవిధంగా విదార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించిన కలెక్టర్ నెహ్రు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పి0చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ విశ్వ, ప్రదానోపాధ్యాయులు మంజుల, పలువురు ఉపాధ్యాయులు, పాటశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన వైద్య ఆరోగ్య ఉద్యోగులు

### కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిరసన ధర్నా

**పాడేరు నవంబర్ 14సూర్య న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన ప్రాంతంలో పనిచేస్తున్న గిరిజన ప్రాంత వైద్య ఆరోగ్య ఉద్యోగులు గురువారం జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో నలుమూలల నుండి అధిక సంఖ్యలో ముందుగా మోదకొండమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో చేరుకొని గిరిజన ప్రాంత వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో అక్కడ నుంచి పెద్ద ఎత్తున నినాదాలతో ముందుకు పోనిస్తూ ర్యాలీగా బయలుదేరి కుమ్మరిపుట్ లో ఉన్న జిల్లా కలెక్టరెట్ కార్యాలయానికి చేరుకొని పెద్ద ఎత్తున నినాదాలతో హోరెత్తించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలక్టరేట్ కర్యాలయమంత నినాదాలతో దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా సి ఐ టి యు నాయకులు ఉమామహేశ్వరరావు, సుందరరావు, గిరిజన ప్రాంత వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం నాయకులు శెట్టి నాగరాజు, లక్ష్మణ్,సచివాలయం ఏఎన్ఎం ల సంఘం నాయకురాలు ఎం వి వి ఎస్ కుమారి, తులబోతి, మాధవి లు ధర్నాను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ... ఈ రోజు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులపై నిరంకుశంగా వ్యవహరిస్తూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఒక వైపు రక రకాల యాపు లతో, మరో వైపు సకాలంలో అన్ లైన్ చేయకుంటే వేధింపులతో మనోవేదనకు గురిచేస్తున్నారని , దీని ఫలితంగా చిన్న వయసులోనే షుగర్ , బిపి లు తెచ్చుకొనే పరిస్థితి నెలకొందనీ, కొంతమని మెంటల్ టెన్షన్తో ప్రయాణ సమయంలో ఆక్సడెంట్ అయి చనిపోయిన సందర్భాలు లేకపోలేదనీ వీటన్నింటికీ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ





అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యతలు వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడేమో ఎఫ్ ఆర్ ఎస్ పేరిట వేధిస్తూ వైద్య ఆరోగ్య ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారనీ, ఇప్పటికే ఎఫ్ ఆర్ ఎస్ లేదని జీతాలు కోత చేశారనీ మండిపడ్డారు. కావున అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన ప్రాంతంలో ఎఫ్ ఆర్ ఎస్ నుండి క్షేత్ర స్థాయి పీల్డ్ సిబ్బందికి మినహాయింపు ఇవ్వాలని, ఎఫ్ ఆర్ ఎస్ తో పిల్డ్ సిబ్బందికి ముడి పెట్టకూడదని,సచివాలయం ఏ ఎన్ ఎం ల సీనియారిటీ లిస్ట్ తయారీలో తప్పిదాలను సవరించాలని, వైద్య ఆరోగ్య కాంట్రాక్ట్ ఉద్యోగులకు 100 శాతం గ్రాస్ జీతం చెల్లించాలని, అర్హులైన ఏ ఎన్ ఎం లకు హెచ్ వి ప్రమోషన్స్ కల్పించాలని, 2021 నుండి చెల్లించాల్సిన ఎఫ్ టి ఎ, సరెండర్ లివ్స్ మంజూరు చేయాలని, వైద్య ఆరోగ్య ఉద్యోగులకు ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా కోత విధించిన జీతాలు వెంటనే చెల్లించాలనీ ప్రభుత్వానికి డిమాండ్



చేస్తూన్నామన్నారు. తమ డిమండ్స్ తక్షణమే స్పందించి పరిష్కారం చేయాలని, లేని పక్షణ ఆందోళన దశల వారీగా మండల కేంద్రంలో చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూల నుండి వైద్య ఆరోగ్య శాఖ లో వివిధ కేటగిరిలో పని చేస్తున్న ఉద్యోగులంతా పెద్ద ఎత్తున హాజరైనారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు కలిసి వైద్య ఆరోగ్య ఉద్యోగుల సమస్యలు తో చేసిన వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి పంపుతానని, తదుపరి చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు. కాగా వైద్య ఆరోగ్య సేవలకు విఘాతం కలిగించే దిశగా అడుగులు ముందుకు వేయకూడదని అన్నారు.

## పవర్ లిఫ్టింగ్ యూనివర్సిటీ టాపర్ కు అభినందనలు

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్14 సూర్యన్యూస్** కృష్ణా యూనివర్సిటీ పవర్ లిఫ్టింగ్ యూనివర్సిటీ టాపర్ గా జగ్గయ్యపేటకు చెందిన జేఆర్సీ -విశ్వభారతి డిగ్రీ కళాశాల



ప్రథమ డిగ్రీ విద్యార్థి గొట్టే సురేష్ ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించాడు కృష్ణా యూనివర్సిటీ స్థాయిలో జరిగిన పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ మరియు పురుషుల బెస్ట్ ఫిజిక్ యూనివర్సిటీ స్థాయి పోటీలలో సురేష్ ఈ విజయాన్ని సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, పెనుగొండ వెంకట రాజీవ్ లు సురేష్ ని అభినందించారు.కళాశాల ఎల్లప్పుడూ ఔత్సహికులైన విద్యార్థులను ప్రోత్సాహిస్తూ భవిష్యత్ లో సురేష్ రాష్ట్ర స్థాయి, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని జగ్గయ్యపేటకు, కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు పొందాలని, నేటి విద్యార్థులకు సురేష్ ఒక ఆదర్శం కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రమేష్, అబ్బులు,తిరుపతిరావు, నారాయణరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు లో 2 వైన్ షాపులో దొంగతనం

### రూ.3 లక్షల రూపాయల నగదు, మద్యం చోరీ

**ఎమ్మిగనూరు టౌన్ నవంబర్ 14 సూర్య న్యూస్** ఈజీ మనీ కోసం అలవాటు పడిన కొందరు దొంగతనాలనే తమ వృత్తిగా ఎంచుకుంటున్నారు. పగలు రెక్కీలు నిర్వహిస్తూ,



రాత్రి సమయాలల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు కొందరు కేటుగాళ్ళు. ఎమ్మిగనూరులో వైన్ షాప్‌నే టార్గెట్ చేశారు దొంగలు. ఎమ్మిగనూరు పట్టణంలో ఎద్దుల మార్కెట్ దగ్గర బుధవారం రాత్రి ఆదిలక్ష్మి వైన్ షాప్ మరియు లక్ష్మణ్ టాకీస్ దగ్గర వైన్స్ లో అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టించారు. రేకులకు బిగించి ఉన్న రేకుల షెడ్డులు కట్ చేసి రేకుల పైనుంచి వైన్ షాప్ లోకి చొరబడి దాదాపుగారూ. 3 లక్షల రూపాయల నగదును దొంగతనం చేసినట్లు వైన్ షాప్ నిర్వాహకులు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో టౌన్ సిఐ శ్రీనివాసులు టౌన్ ఎస్ఐ సంఘటనా స్థలానికి చేరుకుని అన్ని వైన్స్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. దొంగతనంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే.. చోరీ జరిగిన తీరు చూస్తుంటే.. తెలిసిన వాళ్లెవరో ఈ పని చేసి ఉంటారని యజమానులు అనుమానిస్తున్నారు. వీరికి తెలిసిన వారేనా? లేక అసలు దొంగలు ఈ పని చేశారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విధులకు డుమ్మా..!

**మహానంది నవంబర్ 14 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో విధులు నిర్వహిస్తున్న కొందరు ఉద్యోగులు చెప్పా పెట్టకుండా విధులకు డుమ్మా కొట్టారు.రాష్ట్ర స్థాయి అధికారి





పూజల నిమిత్తం క్షేత్రానికి రావడంతో వారి బాగోతం బయట పడింది. మహానంది పుణ్యక్షేత్రంలో వాయిద్య కళాకారులు రెండు సిఫ్ట్ లుగా విధులు నిర్వహిస్తున్నారు. వుదయం విధుల్లో వుండాలసిన ఇద్దరు అధికారుల కన్ను కప్పి విధులకు డుమ్మా కొట్టారు. అయితే రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మరియు ఉపాధి హామీ పథకం డైరెక్టర్ స్వామి అమ్మవార్ల దర్శనార్థం వచ్చారు. ఉన్నతాధికారి కి ఆశీర్వచనం చేసే సుమయంలో అక్కడ విధుల్లో కొందరు వాయిద్య కళాకారులు లేనట్లు గుర్తించారు. విదుల్లో లేనివారిగురించి ఏ ఈఓ మధు ప్రశ్నించగా అక్కడ ఉన్న వారు నోరు తరుముకున్నారు. విధుల్లో లేకుండా అధికారుల కన్ను కప్పి డుమ్మా కొట్టిన వీరిపై ఉన్నతాధికారి ఏవిధమైన చర్యలు తీసుకుంటారో వేచిచూద్దాం.

### మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

## మెగా కంటి వైద్య శిబిరం

**తాళ్ళపూడి/పోలవరం నవంబర్ 14 సూర్య న్యూస్ :** పోలవరం మండలం గుటాల గ్రామంలో సచివాలయం ఆవరణము నందు మానవతా స్వచ్ఛంద సంస్థ పోలవరం




మండల యూనిట్ వారి ఆధ్వర్యంలో అకిరా కంటి పత్రి వారి సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించడం మైనది చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు 273 మందికి కంటి పరీక్షలు చేయించుకున్నారు అర్హులైన 37 మందికి ఎన్టీఆర్ వైద్య సేవలో ఉచితంగా కంటి ఆపరేషన్ చేయుటకు రాజమండ్రి తమ హాస్పిటల్ కు తీసుకువెళ్లారు. అవసరమైన పేద ప్రజలకు మానవత స్వచ్ఛంద సంస్థ పోలవరం వారిచే ఉచితంగా కళ్ల జోళ్ళు అందిస్తామని మానవత సంస్థ అధ్యక్షులు పూనెం పోసిబాబు తెలియజేసారు కార్యక్రమంలో మండల ఎం. పి. పి.సుంకర వెంకటరెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు మానవత సంస్థ తరుపున అధ్యక్షులు పూనెం పోసిబాబు, సెక్రటరీ తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ సిద్ధా కృష్ణమూర్తి, సుందర సత్యనారాయణ, పరిశీలకులుగాతాళ్ళపూడి మండలానికి చెందిన రిజనల్ చైర్మన్ చంద్రయ్య మరియు జిల్లా ఎమర్జెన్సీ విభాగం సభ్యులు సాయన సుబ్బారావు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వేడుకలు

**జగ్గయ్యపేట నవంబర్14 సూర్యన్యూస్** బాలల దినోత్సవం సందర్భంగా గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తిరుమలగిరి లో బాలల దినోత్సవం వేడుకలు



ఘనంగా జరిగినాయి మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూకు బాలలంటే చాలా ఇష్ట మని అందుకే ఆయన పుట్టినరోజు సందర్భంగా భారత ప్రభుత్వం నెహ్రు పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపు కుంటున్నామని విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేసారు.తదుపరి విద్యార్థులకు మితాయిలు పంచి పెట్టడం జరిగింది. క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# భవిష్యత్తులో అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనమే నాంది

### జిల్లాలో కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**కాకినాడ బ్యూరో నవంబర్ 14సూర్య న్యూస్ :**







చిన్నతనం నుంచే పఠనాసక్తి పెంచుకోవడం ద్వారా భవిష్యత్తులో అవసరమయ్యే జ్ఞానసముపార్జనకు సరైనా పునాది వేసుకోవచ్చుని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు.57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం కాకినాడ మేన్ రోడ్ లో ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్, డీఈవో పి.రమేష్ పూలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రసంగించారు. పుస్తక పఠనం అనేది చాలా మంచి అలవాటని చిన్నతనం నుంచే పఠనాసక్తి పెంచుకోవాలన్నారు. రోజు చదివే పాఠ్య పుస్తకాలతో పాటు లోక జ్ఞానం, విజ్ఞానాన్ని కలిగించే పుస్తకాలు చదవడంపై ఆసక్తి పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ చిన్నారులకు సూచించారు. రోజు పుస్తక పఠనం చేయడం ద్వారా భవిష్యత్‌కు అవసరమయ్యే జ్ఞాన సముపార్జనకు సరైన పునాది వేసుకునేందుకు మంచి అవకాశం ఉంటుందన్నారు. పుస్తక పఠనాన్ని నిరంతరం కొనసాగిస్తు ఒక అలవాటుగా మార్చుకోవాలన్నారు. గ్రంథాలయాలలో అన్నీ రకాల విజ్ఞాన పుస్తకాలు లభిస్తాయని ఏదైనా ఒక వస్తువు తయారీ విధానం గురించి గాని గతంలో జరిగిన సామాజిక, చారిత్రక విశేషాలు గురించి గాని ఎవరైనా గొప్ప వ్యక్తి గురించి పుస్తకం వ్రాయబడి ఉంటే అది కచ్చితంగా గ్రంథాలయంలో ఉంటుందన్నారు. ఇటువంటి మంచి పుస్తకాలు చదవడం ద్వారా జ్ఞాన సంపదతో పాటు మానసికాభివృద్ధి పెరుగుతుందని మన పూర్వీకులు ప్రగాఢంగా విశ్వసించేవారని ఆయన తెలిపారు. పుస్తకాలు విజ్ఞాన భాండాగారాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చిన్నారులకు సూచించారు. జిల్లా విద్యాశాఖాధికారి పి. రమేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఉద్యమానికి అయ్యంకి వెంకట రమణయ్య నాంది పలికారన్నారు. పాతూరి నాగభూషణం దీనిని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి గ్రంథాలయాల ఏర్పాటుకు ఐదు దశాబ్దాల పాటు కృషి చేశారని ఆయన తెలిపారు. తెలుగులో గ్రంథాలయాల కొరకు అయ్యంకి వెంకట రమణయ్య ఈ గ్రంథాలయ ఉద్యమాన్ని నడిపి దానిని వ్యాప్తి చేయడం ద్వారా గ్రంథాలయ పితామహుడుగా పేరు పొందారన్నారు. ఆయన తదనంతరం గాడిచర్ల హరిసర్వోత్తమరావు, వావిలాల గోపాలకృష్ణయ్య వంటి పెద్దలు గ్రంథాలయాలకు ఎంతో కృషి చేశారన్నారు. గ్రంథాలయ ఉద్యమం ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంతో సమాంతరంగా సాగిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమాలకు గ్రంథాలయాలు నిలయాలుగా పనిచేశాయని డీఈవో పి.రమేష్ ఈ సందర్భంగా చిన్నారులకు గుర్తు చేశారు.జిల్లా ఉప విద్యాశాఖాధికారి నాయుడు వేంకటేశ్వర రావు మాట్లాడుతూ వివిధ రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే పబ్లిక్ సర్వీసు కమిషన్, సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకు సంబంధించినవి ఎన్‌డిఎ, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, రైల్వే సర్వీసు ఉద్యోగాలకు సంబంధించి అవసరమైన పుస్తకాలతోపాటు సాహిత్యం, సంస్కృతం, నవలలు, భక్తి, విద్య, ఆరోగ్యం, చరిత్ర తదితర రకాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉంటాయని కావున గ్రంథాలయాలను అందరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వీఎల్ఎన్ఎస్. వర ప్రసాద్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో అన్ని శాఖ గ్రంథాలయాలలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు ఈ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ విశిష్టతను ప్రజలకు తెలియజేయడం వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తొలి రోజు కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ పోటీలు నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ ఇన్చార్జి ఉప గ్రంథాలయ అధికారి కె.కిషోర్, సిబ్బంది డి.రవి కుమార్, ఎ.వి.ఎస్.నాగేంద్ర కుమార్, ఎస్.రాజు, టి. వీర్రాజు, జి. దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

**ఆలూరు నవంబర్ 14 సూర్య న్యూస్ :** మండలకేంద్రమైన ఆలూరు నందు ప్రగతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలవేసి



ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ రాలు పద్మావతి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని నెహ్రూ కు చిన్నపిల్లలు, గులాబీలు అంటే ఎంతో ఇష్టమని ఆయన జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆయా కార్యక్రమాలలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బయ్యారం మండల ప్రత్యేక అధికారిగా పురుషోత్తం

**మహబూబాబాద్ నవంబర్ 14 సూర్య న్యూస్:-** మహబూబాబాద్ జిల్లా పరిషత్ సీఈఓ డి. పురుషోత్తం బయ్యారం మండల పరిషత్ కుటుంబ సర్వే ప్రత్యేక అధికారిగా



గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ విజయలక్ష్మి,ఇతర స్టాఫ్ సిబ్బంది ప్రత్యేక అధికారిని శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొరకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు.అనంతరం కొత్తపేట గ్రామపంచాయతీ నందు జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ విజయలక్ష్మి,ఎంపిఓ సుబ్రమణ్యస్వామి,సూపరింటెండెంట్ దైవాధీనం తదితరులు పాల్గొన్నారు.

### సచివాలయ సిబ్బంది తీరుపై

## డిడిఓ ఫిర్యాదు..!

**రుద్రవరం నవంబర్ 14 సూర్య న్యూస్ :** మండలంలోని ముత్తలూరు గ్రామ సచివాలయం లో విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సచివాలయ సిబ్బంది తీరు పై కార్యదర్శి ప్రభాకర్




గురువారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వే జియో టాకింగ్ నిర్వహించాలని ఆదేశించినప్పటికీ ముత్తలురు సచివాల యంలో డిజిటల్ ఆపరేటర్ సర్వే పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తన తోటి సిబ్బందిని కూడా సర్వే పట్ల నిర్లక్ష్యం వహించడంపై కార్యదర్శి ప్రభాకర్ సర్వే పట్ల నిర్లక్ష్యం వహించకుండా సచివాలయ సిబ్బందికి సూచించిన ప్రకారము సర్వేను సక్రమంగా నిర్వహించాలని సూచించడంతో ఇందుకు అక్కడ డిజిటల్ ఆపరేటర్ మేమే ఎందుకు సర్వేలు చేయాలి , ఎందుకు పింఛన్లను పంపిణీ చేయాలి, నువ్వు కూడా సర్వే చేయాలి కదా, నువ్వు కూడా పింఛన్లను పంపిణీ చేయాలి కదా, నువ్వు చేయకుంటే మేము చేయమంటూ డి డి ఓ ను ఏక వచనంతో సంబోధించి అవమాన పడే విధంగా మాట్లాడినారంటూ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ పరిపాలన అధికారికి ఫిర్యాదు చేయడం జరిగిందని కార్యదర్శి ప్రభాకర్ తెలిపారు.

## రైతుల సహకారంతోనే సొసైటీల అభివృద్ధి సాధ్యం

**- సొసైటీ చైర్మన్ మూల మధూకర్ రెడ్డి**

**మహబూబాబాద్ నవంబర్ 14 సూర్య న్యూస్:-** రైతుల సహాకారంతో సహకార సంఘాలు ఏర్పాటు కావడం జరిగిందని సొసైటి చైర్మన్ మూల మధూకర్ రెడ్డి అన్నారు. మండల



కేంద్రంలో మండల రైతు సహకార సంఘం కార్యాలయంలో సహకార సంఘం వార్షిక వేడుకలను సిఈఓ అనూష ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మఖ్య అతిధిగా చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ 1905 సహకార సంఘాలు అనధికారికంగా పని చేశాయని1956 ఉమ్మడి రాష్ట్రంలో సహకార సంఘాలు ఏర్పాటు కావడం జరిగిందని తెలిపారు.సంఘాలు సంఘటితంగా సేవల ఫలాలు అందరికీ అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంజీ, సొసైటి అసిస్టెంట్ రిజిస్టార్ ప్రవీణ్,సీనియర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,సోసైటి డైరెక్టర్లు నాగమణి,వేల్పుల శ్రీనివాస్,పగడాల శ్రీను, రాకేష్,వెంకటేష్ రావు,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి బయటపడ్డ విభేదాలు..!

### జనసైనికులు ఎవరికి వారు యమునా తీరాం..!

**పామిడి నవంబర్ 14 సూర్య న్యూస్** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యకర్తల కోసం కలిసి పనిచేయాలని ఆదేశిస్తే గుంతకల్ నియోజకవర్గంలొ పామిడి పట్టణంలో మాత్రం జనసైనికులు ఎవరికి వారు యమునా తీరగ మారారని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు వివరాల్లోకి వెళ్ళితే జనసేన పార్టీ తరఫున ఉమ్మడి అనంతపురం జిల్లా అహుడా చైర్మన్ పిసి వరుణ్ ర్యాలీగా వస్తున్నందున పామిడి పట్టణంలో మాత్రం జనసేన పార్టీ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి ఒక వర్గం హైవే దగ్గర ఒక వర్గం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉండిపోయారు ప్రతి జిల్లాలో ప్రతి మండలంలో కార్యకర్తలు కలిసిమెలిసి పార్టీ కోసం పని చేస్తుంటే పామిడి పట్టణంలో మండలంలో మాత్రం కొంతమంది ఒకరిద్దరు మాత్రమే పార్టీకి వెన్నుపోటు పొడుస్తూ మా నాయకుడు వస్తే మేము పనిచేస్తాం లేకుంటే పక్కన ఉంటాం అనే విధంగా వ్యవహరించడం చాలా




విడ్డూరంగా ఉందన్నారు కొంతమంది మాత్రం పార్టీ స్థాపించినప్పటి నుంచి పార్టీ కోసం పని చేస్తున్నారు ఏది ఏమైనా గుంతకల్ నియోజకవర్గం లో గతం నుండి వర్గాలు ఉన్న జిల్లా నాయకులు ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడంపై అనుమానాలకు తావిస్తోంది ఎందుకంటే గుంతకల్లు నియోజకవర్గం లో బీసీ సామాజిక వర్గం ఎక్కువ ఉండి పవన్ అభిమానులు కూడా వేల సంఖ్యలో ఉన్నారు కానీ అభిమానులు గుర్తించకుండా కొంతమంది మాత్రమే కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ నాయకులకు ఇబ్బంది పెట్టే విధంగా ఉన్నారు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాత్రం పార్టీ కోసం పని చేయండి కచ్చితంగా గుర్తింపు ఇస్తామని చాలా సందర్భాల్లో చెప్పారు పామిడి మండలంలో మాత్రం పవన్ మాటలు బేకాతర చేస్తూ ఎవరికి వారు యమునా తీరంలో ఉన్నారు ఇప్పటికైనా జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు స్పందించి కార్యకర్తలు కలిసి మెలిసి ఉండి పార్టీ కోసం పనిచేయాలని కోరుతున్నారు.

## ఎస్ పివిఎం డిగ్రీ కళాశాలలో
# ఘనంగా బాలల దినోత్సవం

**గోరంట్ల నవంబర్ 14సూర్య న్యూస్** పట్టణం లోని శ్రీ కృష్ణదేవారాయ జూనియర్ కళాశాల మరియూ ఏస్ పి వి ఏం డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాళ్ళు భక్తవత్సలం




మరియు విజయలక్ష్మిల అధ్యక్షతన ఎన్ ఎస్ ఎస్ లు ఆజాద్, రఘునాథరెడ్డి మరియూ బాలమోహన్ ల పర్యవేక్షణలో కాశాలలో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని "బాలలదినోత్సవం" ను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వక్తలు ప్రసంగిస్తూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత మొట్టమొదట ప్రధానమంత్రిగా పదవిని చేపట్టి భారత ఆర్థికాభివృద్దిని పెంపొందింప చేయడానికి పంచవర్ష ప్రణాలికలను అమలు పరిచిన తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ దేశ ప్రగతికి ఆర్థిక సంస్కారణలను అమలుపరుస్తూ దేశాన్ని అబివృద్ది పథం వైపు నడిపిన సంస్కర్త అన్నారు, నెహ్రూకు పిల్లలంటే అమితమైన ప్రేమ కలవాడన్నారు, నేటి పిల్లలే రేపటి పౌరులుగా అభివర్ణించిన వ్యక్తి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు నెహ్రూకి నివాళులను అర్పించి ఆయన ఘనతను చాటిచెప్పారు, ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మెడిసిన్, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం

**తాళ్ళపూడి నవంబర్ 14 సూర్య న్యూస్ :** రెండవ అంతస్తు నుంచి జారిపడి ఎమర్జెన్సీ పరిస్థితిలో ICU లో వైద్యం పొందుతున్న తాళ్లపూడి గ్రామస్థుడు కాటూరి నాగార్జున



కుమార్తె కాటూరి తాప్సీకు (8వ తరగతి విద్యార్థి) మెడిసిన్, వైద్య ఖర్చుల నిమిత్తం మానవత తరపున 6 వేల రూపాయలు సంస్థ సభ్యులు 5 వేలు కలిపి మొత్తంగా 11 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనది ఆర్థిక సహాయం అందించిన మానవత సేవా సభ్యులు చంద్రయ్య మాష్టర్, 1,000 , మునేశ్వరరావు 1,000 , అంకెం సురేష్ 500 ,అప్పన హనుమంతరావు, 500 సాయన సుబ్బారావు,500 ,తుంపూడి నాగభూషణగుప్తా,500 చెరుకు ఆంజనేయులు 500 ,పెమ్మాడి దుర్గాప్రసాద్ 500 మొదలకు సభ్యులు ఉన్నారు.

# 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

తాసిల్దార్ మల్లికార్జునరావు కు వినతిపత్రం అందజేస్తున్న 108 సిబ్బంది

**రుద్రవరం నవంబర్ 14 సూర్య న్యూస్** 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తాసిల్దార్ మల్లికార్జున రావు ఎంపీడీవో లకు సిబ్బంది వినతి పత్రం గురువారం



అందజేశారు. ఈ సందర్భంగా 108 ఉద్యోగులు బైరం ప్రసాద్, ముత్తలూరు శ్రీనివాసులు, లుక్కు శ్రీవాసులు, సురేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే 108 సర్వీస్ లను నేరుగా నిర్వహించాలి అని, స్లాబ్స్ ప్రకారం వేతనాలు చెల్లించాలి అని, 8 గంటలు పని విదానం అమలు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ లో ఈ ఎం టి పోస్టుల లొ 108 ఉద్యోగులతో భర్తీ చేయాలి అని, సహజ మరణం మరియు ప్రమాదాల్లో చనిపోయిన వారికి 25 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## దండోదక స్నానమాచరించిన
# శ్రీ మఠం పీఠాధిపతులు






**మంత్రాలయం నవంబర్ 14 సూర్య న్యూస్** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదీంద్ర తీర్థులు గురువారం వేకువ జామున కార్తీక శుద్ధ త్రయోదశిని పురస్కరించుకుని తుంగభద్ర నది లో దండోదక స్నానాన్ని ఆచరించారు. అనంతరం శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదీంద్ర తీర్థుల గురు సార్వభౌమ విద్యాపీఠం విద్యార్థులు కు శ్రీమన్ న్యాయ సుధా పరిక్ష ను నిర్వహించారు. ఈ పరిక్ష ను తుంగభద్ర నది ఒడ్డున ఆధ్యాత్మిక వాతావరణం లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురు సార్వభౌమ విద్యాపీఠం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థిని ఎన్.చందన
# 564 మార్కులతో స్కూల్ ఫస్ట్

సాధించినందుకు కేజీబీవీ టీచర్స్ విద్యార్థినీకు బహుమతిని అందజేశారు





**సోమందేపల్లి నవంబర్ 14 సుర్య న్యూస్** మండల కేంద్రంలోని పాపిరెడ్డి పల్లి వద్ద ఉన్న కేజీబీవీ పాఠశాలలో 2023- 24 సంవత్సరానికి గాను స్కూల్ ఫస్ట్ ( 564 )మార్కులు తెచ్చుకున్న సోమందేపల్లి గ్రామానికి చెందిన నీరుగంటి నరసింహమూర్తి, ఎన్, ప్రభావతమ్మ, కుమార్తె ఎన్, చందనకు కేజీబీవీ ఉపాధ్యాయినీలు చిల్డ్రన్స్ డే సందర్భంగా విద్యార్థినీని పిలిచి బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయనీలు మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు నీరుగంటి చందనాను ఆదర్శంగా తీసుకొని మీరు కూడా ఆ అమ్మాయి కంటే ఇంకా ఎక్కువ మార్కులు సాధించాలని మన కేజీబీవీ పాఠశాలకు మంచి పేరు తెచ్చేలా కష్టపడి చదవాలని ఉపాధ్యాయినీలు కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా నీరుగంటి చందనాను ఉపాధ్యాయినీలు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు, కేజీబీవీ ఉపాధ్యాయనీలు, విద్యార్థినిలు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డులు లేక డ్రైనేజీలు లేక అస్తవ్యస్తం..!

## పారుతున్న మురికినీరు...!

**రాయదుర్గం నవంబర్ 14 సూర్య న్యూస్** మండల పరిధిలోని కాశీపురం గ్రామంలో డ్రైనేజీ లేకపోవడంతో వర్షాకాలం వస్తే బురద రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై మురికి నిలవడంతో దోమల వ్యాప్తి చెందడం, మురికినీరు దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు ఇంట్లో ఉండలేకపోతున్నా మని గ్రామస్తులు వాపోతున్నారు.సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రతి రోజు విధిగా పారిశుధ్య నిర్వహణ చేపటాల్సిన అధికారులు అలసత్వం వహిస్తుం డడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పారిశుధ్య నిర్వహణ క్షేత్రస్థాయిలో అధికారులు పనుల పర్యవేక్షణ చేపట్ట కపోవడంతో సక్రమంగా కొనసాగడం లేదనే విమర్శలు కనిపిస్తున్నాయి.

**రోడ్డుపై పారుతున్న మురుగు నీరు:-** డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో రోడ్లపై పారుతుంది. మురికినీరు రోడ్లపై పారుతుంది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మురికి నీరు రోడ్డుపైనే నిల్వ ఉండటంతో చుట్టూ పక్కన నివసిస్తున్న వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికినీరు రోడ్డుపైనే



నిలుస్తుండడంతో పరిసరాలు దుర్గంధభరితంగా మారుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. సాయంత్రం అయితే చాలు దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. అసలే వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధుల ప్రమాదం పొంచి ఉంది. ప్రజలు, దోమల బెడద తో మరింత కష్టాలు ఎదుర్కొంటున్నారు. అన్నారు మురుగునీరు పోవడానికి కొన్ని చోట్ల కాలువలు ఉన్నా, అవి పూడుకుపోయి నిరుపయోగంగా మారాయి. దీంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది.

**విన్నవించినా స్పందన కరువు:-** పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ స్పెషల్ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పారిశు ధ్య నిర్వహణపై దృష్టి సారించడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య నిర్వహణ పై ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాశీపురం గ్రామంలో మురుగు కాల్వల పూడిక తీయడం తో పాటు, పూర్తిస్థాయి డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకే
# గ్రంధాలయాలు

విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య


**మహానంది నవంబర్ 14 సూర్య న్యూస్** గ్రంధాలయాలు విజ్ఞానాన్ని పెంపొందిం చుకునేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని మండల విద్యాశాఖ అధికారి



రామసుబ్బయ్య తెలిపారు. గురువారం 57వ గ్రంధాలయ వారోత్సవాల సందర్భంగా తిమ్మాపురం లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా చాచా నెహ్రు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ గ్రంధాలయాల ద్వారా ప్రతి ఒక్కరూ ఎక్కడెక్కడ జరిగే సమాచారాన్ని న్యూస్ పేపర్ల ద్వారా తెలుసుకోవచ్చునని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయ అధికారి రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పెనుగంచిప్రోలు
# మండల శాఖ నూతన కార్యవర్గం

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 14 సూర్యన్యూస్ :** జగ్గయ్యపేట నియోజవర్గంలోని పెనుగంచిప్రోలు గ్రామంలో గురువారం ఎస్ఎస్పిఎం జిల్లా పరిషత్ ఉన్నతబాలికల



పాఠశాలలో పెనుగంచిప్రోలు మండల ఐక్య ఉపాధ్యాయ పెడ రేషన్ శాఖ నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది.గౌరవఅధ్యక్షులుగా చెవుగాని శ్రీనివాసరావు,అధ్యక్షులుగా షేక్ ప్రైమర్ సాహెబ్, ప్రధాన కార్యదర్శిగా భూక్యా.రాములు. ఉపాధ్యక్షులుగా బాణావత్ వెంకటేశ్వర నాయిక్ కోశాధికారిగా మంగినేని రామకృష్ణ సహాధ్యక్షురాలుగా నిమ్మగడ్డ కుసుమలత, జిల్లా కార్యదర్శిగా చాగర్ల రామారావు,ఆడిట్ కమిటీ కన్వీనర్ గా యలగందుల కిషోర్ ,కార్యదర్శులుగా బిట్టా వెంకటరమణ,బేతపూడి నవకోటి సిహెచ్ మదు, త్రివేణి.ఏకగ్రీవంగా న్నికయారు.ఈ కార్యక్రమానికి యుటిఎఫ్ రాష్ట్ర ప్రతినిధి లీలా ఎన్నికల ఆఫీసర్ గాను,సుధానంద్ జిల్లా కార్యదర్శి పరిశీలకులుగా వ్యవహరించారు.ఈ కార్యక్రమం లో పెనుగంచిప్రోలు యుటిఎఫ్ కార్యకర్తలు, అభిమానులు మరియు జగ్గయ్యపేట అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అల్లిక నరసింహారావు జి ముక్తేశ్వరరావులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు

**ఆలూరు నవంబర్ 14 సూర్య న్యూస్ :** గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఈఓపిఆర్డి ప్రభాకర్ అన్నారు. గురువారం స్థానిక యంపిడిఓ కార్యాలయం నందు గ్రామ పంచాయతీ ల అభివృద్ధి పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా



ఆయన మాట్లాడుతూ గ్రామ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు. బడ్జెట్ ప్రణాళికలు తయారు చేసుకుని వాటి అమలు కోసం కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధికి దృష్టి సారించినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో సర్పంచులు. పంచాయతీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాచిల్డ్రన్స్ డే వేడుకలు

**మంత్రాలయం నవంబర్ 14 సూర్య న్యూస్** నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని మంత్రాలయం జిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు విఠోబరావు



అన్నారు. గురువారం బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ జాతీయ నాయకుల జీవితాలు స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బాలల అన్ని రంగాల లోనూ ఆసక్తికరపరిచి భవిష్యత్తులో రాణించాలని పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడారు. గొప్ప వాళ్ళ చరిత్రలు చదివి, మీరు కూడా జీవితంలో ఉన్నతంగా ఎదుగుదలకు బాట లు వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల కు పాఠశాలల్లో అన్ని



రకాలుగా ప్రభుత్వాలు సౌకర్యాలు అందిస్తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. అనంతరం కార్యక్రమంలో చిన్నారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడమైనది. బాలికల అద్భుత నృత్యాలు ఉపాధ్యాయులని విద్యార్థులను ఎంతగా నో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోట్ల చంద్రశేఖర్,రామన్న, భూషణ్, వీరేశ్రావ్,అన్వర్, ఈరన్న, ఉమామహేశ్వరి, వీణ కుమారి, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాచాని సోమప్ప ఇంగ్లీష్ మీడియం స్కూల్లో
# బాలల దినోత్సవ వేడుకలు

**ఎమ్మిగనూరు టౌన్ నవంబర్ 14 సూర్య న్యూస్ :** మంచి భవిష్యత్తుకు పునాది వేసేలా బాల్యం ఉండాలని మా చాని సోమప్ప ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెచ్ఎం శారద పేర్కొ న్నారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని గురువారం మా చానెల్ సోమప్ప ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ విద్యార్థులు దేశాన్ని ఉన్నతంగా తీర్చి దిద్దేందుకు మంచి లక్ష్యాలతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతం త్ర్యం తెచ్చిన మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ వంటి ఎందరో మహనీయుల త్యాగాలను పిల్లలకు వివరించారు. ప్రపంచంలోనే ఉత్తమ శక్తిగా ఎదిగే అవకాశం మన దేశానికే ఉందని అన్నారు. మహనీయుల ఆశయాలు, ఆలోచనలను విద్యార్థులు అలవరుచుకోవాలని సూచించారు. అన్నిరంగాల్లో దేశ పురోగాభివృద్ధిలో బాలలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఎంతో ఉన్నత స్థాయికి చేరాలని చెప్పారు.



నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. తమ స్కూల్ విద్యార్థులు అన్ని విభాగాలలో రానిస్తూ స్కూల్ కి మంచి పేరును తీసుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అటు చదువులోను, క్రీడల్లోనూ, సాంస్కృతిక రంగాల్లో బాగా రానిస్తూ పలు అవార్డులు సాధిస్తున్నా రని కొనియాడారు. ఉత్తమ అధ్యాపకులతో పిల్లలకు క్రమ శిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో పలు పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు.

సూర్య
శుక్రవారం 15 నవంబర్, 2024

## నందవరం లో ఘనంగా 57వ జాతియ
# గ్రంథాలయ వారోత్సవాలు

**నందవరం నవంబర్ 14 సూర్య న్యూస్** శాఖ గ్రంథాలయం నందవరం లో గురువారం గ్రంథాలయం నందు 57వ జాతియ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవం



మరియు బాలల దినోత్సవం వేడుకలు పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి, గ్రంథాలయ అధికారి శివరాం, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకే గ్రంథాలయాలు. దోహదపడతాయని తెలిపారు. కార్యక్రమం కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు నందవరంమండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా 14వ తేది నుండి 20వ తేదీ వరకు జరిగే ఈ గ్రంథాలయ వారోత్సవాలు ,పాఠకులు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల పాఠకులు గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయం ఆవరణంలో
# రూములు కూల్చడం అన్యాయం..!

**ప్రొద్దుటూరు నవంబర్ 14 సూర్య న్యూస్** : స్థానిక పట్టణంలోని తాత్కాలిక కూరగాయల మార్కెట్ పక్కన ఉన్న పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో అమ్మవారికి ప్రసాదం కోసం



ఏర్పాటు చేసుకున్న రూములు పడగొట్టారు ఇది చాలా అన్యా యమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ పేర్కొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నాతో వివరణ తీసుకొని రూముల పడగొట్టమని హై కోర్టు ఆదేశాలు ఇచ్చిందని, నడిరోడ్డు పై ఉన్న బ్రాందీ షాపు వుందని అది అక్రమ కట్టడమైన దాని వైపు చూడలేదని, నేను ఒక దళిత నాయకుడిని కాబట్టే తెల్లవారుజామున రూములపడగొట్టారన్నారు. రిలయన్స్ పక్కన జనరేటర్ రూమ్ అక్రమ కట్టడం అని అధికారులకు తెలియదా అని అధికారులు ప్రశ్నించారు. కమిషనర్ నిజాయితి గా వ్యవహరిస్తే, సోమవారంమిమ్ములను కలిసి ప్రొద్దుటూరులో అక్రమ కట్టడాలు ఒక లిస్టు ఇస్తామని, మీరు3 రోజుల్లో అక్రమ కట్టడాలు కూల్చితే స్వాగతిస్తామన్నారు. ఫిర్యాదు స్వీకరించిన్యాయం చేయకపోతే మీరు స్పందించలేదని భావించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా దళిత నాయకులు, ప్రజా సంఘాలు సోమవారం వచ్చి మిమ్మల్ని కలిసి లిస్ట్ ఇస్తామన్నారు. నాయకులు మాట్లాడె మాటలకు ఇక్కడి ప్రవర్తనకు భిన్నంగా వుందని, ఒక న్యాయవాదు ముఖ్య అనుచరుడు అయిన అంజి కమిషనర్ కు ఫిర్యాదు చేసారు. ఒక దళిత నాయకుడు పైకి యేదుగుతుంటే ఓర్వలేక పోతున్నారన్నారు.

## కార్తీక వన సమారాధన కార్యక్రమం లో పాల్గొన్నా జనసేన పార్టీ నా సేన కోసం
# నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి





**తూర్పుగోదావరి /రాజానగరం నవంబర్ 14 సూర్య న్యూస్:** దివాన్ చెరువు గ్రామం లో ఫ్రూట్స్ మార్కెట్ కమిటీ ఆహ్వానం కార్తీక వన సమారాధన కార్యక్రమం లో పాల్గొన్నా జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటి కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి , వారి కుమార్తె బత్తుల వందనాంబిక రాజమహేంద్రవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూడ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గంధం వేడుకలు

**ప్రత్యేక పూల అలంకరణలో దర్గా ప్రాగణం...భక్తులకు అన్నదానం**

**బుక్కరాయసముద్రం నవంబర్14 సూర్య న్యూస్** హిందూ,ముస్లిం సోదరులకు ఐక్యతగా విరాజిల్లుతున్న మండల కేంద్రంలోని దైవ స్వరూపులైన హజరత్ సయ్యద్ షా వలి, బీబి



మరియంబీ ల గంధం మహోత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించా రు. పవిత్ర గంధంను ప్రత్యేక పూల డెకరేషన్లతో,రంగురంగుల విద్యుత్ అలంకరణల మధ్య ఫకీర్ల డప్పులతో జల్సాగా బయలుదేరి దర్గాలోకి చేరింది. బనగానపల్లి స్వామి హజరత్ సయ్యద్ అహ్మద్ భాషా ఖాద్రి కుమారులు హుస్సేన్ బాదుషా ఖాద్రి ఆధ్వర్యంలో సలాం, ఫాతెహా ఖానీ నిర్వహించారు. అనంతరం భక్తాదులకు,గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రజలే కాకుండా జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు,స్వామివారి శిష్య బృందం పాల్గొన్నారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

**యాడికి నవంబర్ 14 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని పంచాయతీ ఆఫీస్ లో ఉన్న గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభోత్సవ సందర్భంగా



జవహర్ లాల్ నెహ్రూ జయంతి మరియు బాలల దినోత్సవం సందర్భం గా ఆయన చిత్రపటానికి ముఖ్య అతిథి ఈ.వో. లక్ష్మణ్ చే పూలమాలవేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు పంచాయతీ సెక్రటరీ హాజీ మరియు ఉపాధ్యాయులు కొత్త రాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ.వో. లక్ష్మణ్ మాట్లాడుతూ మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ గురించి క్లుప్తంగా వివరించారు. అదేవిధంగా ఉపాధ్యాయుడు కొత్త రాయుడు మాట్లాడుతూ గురువారం నెహ్రూ జయంతి రోజే బాలల దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతున్నదని తెలియజేసినారు. కావున ఇదే రోజు గ్రంథాలయ వారోత్సవాలు కూడా జరుపుకుందురని విద్యార్థిని, విద్యార్థులకు తెలిపారు. హాజీ మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చిన్నతనం నుంచే గ్రంథాలయాలకు రావడం అలవాటు చేసుకుని పుస్తక పఠనం అలవాటు చేసుకోవడం మంచి లక్షణంగా ఆయన పిల్లలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎం. మధుసూదన్ , గ్రంథాలయ సిబ్బంది వినయ్ కుమార్, గ్రంథాలయ పాఠకులు రాజేష్, శ్రీనివాసులు , దత్తాత్రేయ, రాహుల్ మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయడం జరిగింది.

# ఘనంగా హరిహరపుత్రుడు శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట

**తండోపతండాలుగా తరలివచ్చిన భక్తాదులు ... భక్తాదులకు తీర్థప్రసాదాలు అందించిన ఆలయ కమిటీ సభ్యులు**

**సోమందేపల్లి నవంబర్ 14 సూర్య న్యూస్** మండల కేంద్రంలో అక్కమ్మ గారి కొండ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా శ్రీ మహాగణపతి,శ్రీ సుబ్రహ్మణ్యస్వామి,శ్రీ మాలికాపురమ్మ, శ్రీ అయ్యప్ప స్వామి వారి విగ్రహముల ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, 13 వ తేది రోజున బుధవారం గంగపూజ,గోపూజ, మహాగణపతి పూజ, స్వస్తివాచన దేవనాంది, కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట,గణపతి, నవగ్రహ హోమాలు, జలాధివాసం,









12:30 గంటల కు మంగళ హారతితో పూజలు నిర్వహించారు. తదనంతరం 4:00 ల నుండి మహాస్నానం, వాస్తు హోమం,మూలమంత్ర హోమాలు, పంచసూక్తి హోమాలు, ధ్యానాదివాసం, శయ్యాదివాసం పుష్పాదివాసం, అష్టాఅవధానం సేవ, రాత్రి 9 గంటలకు మహా మంగళహారతి ఇచ్చారు. 14 వ తేదీ రోజ గురువారం యంత్రస్థాపన, నవరత్న స్థాపన, విగ్రహ స్థాపన, కళా హోమం,ప్రతిష్ఠా హోమం, కళాన్యాసం,నేత్రోన్మలనం, ప్రాణ ప్రతిష్ట ముహూర్తం, శాంతిపౌష్టిక హోమాలు, బలిహారం, పూర్ణాహుతి, అభిషేకం,అర్చనలు, తీర్థ ప్రసాదాలు భక్తాదులకు అందించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు, మాల ధరించిన అయ్యప్ప స్వాములు, గ్రామంలోని మహిళలు, భక్తాదులు,పుర ప్రముఖులు, గురుస్వాములు,శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపనల్గొ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి సేవలో పునీతులయ్యారు.

## పాతచామలపల్లి మండల పరిషత్ ఉన్నత పాఠశాల నందు
# బాలల దినోత్సవ వేడుకలు

**చిలమత్తూరు (రూరల్), నవంబర్ 14 సూర్య న్యూస్** : మండల పరిధిలోని పాతచామలపల్లి గ్రామం ఎంపీ యుపి స్కూల్ నందు గురువారం బాలల దినోత్సవ




వేడుకలను ఘనంగా నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి ఉపాధ్యాయులు విద్యార్థులు పూల మాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. నెహ్రూ కు చిన్నపిల్లలు,గులాబీలు ఎంతో ఇష్టమని తెలిపారు. ఆయన జయంతి సందర్భంగా బాలలదినోత్సవాన్నినిర్వహించుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆయా కార్యక్రమాలలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 22 వేళా 5 వందల గోకులాల...
# నిర్మాణానికి చర్యలు: ఈ జి ఎస్ డైరెక్టర్

**మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ కుమార్**

**మహానంది నవంబర్ 14 సూర్య న్యూస్** రాష్ట్రంలో 22వేళా 5వందల గోకులం షెడ్ ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర పంచాయితీ రాజ్ మరియు మహాత్మా గాంధీ ఉపాధి





హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ కుమార్ తెలిపారు. గురువారం మహానంది మండలంలోని బొల్లవరం, అల్లినగరం, ఎం సి ఫారం, గాజులపల్లి రైల్వేస్టేషన్, గాజులపల్లి గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈసంద ర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా అక్టోబర్14నుండి నవంబరు20 వరకు26వేల రోడ్లకు భూమిపూజ చేయడం జరిగిం దన్నారు. అందులో 15వేళకు పైగా నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. 3వేల రోడ్లు పూర్తి అయినట్లు తెలిపారు. పాడి రైతులకు గేదెలు ఉన్నవాటిని బట్టి షెడ్డు నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ఇళ్ల మధ్యన వేసిన రోడ్లతో పాటు ఇళ్లకు చేరుకునే రోడ్లను వేయాలని గ్రామస్తులు అడగటం జరిగిందని తెలిపారు. వచ్చే సంవత్సరం గ్రామ సభలలో చర్చించి వాటి నిర్మానానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట పిడి జనార్ధన్ రావు, ఎ ,స్సీ శ్రీనివాసులు. ఏపిడి బాలాజీ నాయక్,డిఎల్పిఓ రాంబాబు, ఎంపిడిఓ మహమ్మద్ దౌల,ఈఓ ఆర్డీ నాగేంద్ర, ఏపీఓ మనోహర్,పంచాయతీ కార్యదర్శులు సంజీవరావు, భాస్కర్,రాజశేఖర్ రెడ్డి, రామేశ్వర రెడ్డి,మధుసూదన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలి

**శాసనసభ్యులు సుజనా చౌదరి**

**విజయవాడ అక్టోబర్ 14 సూర్య న్యూస్** వైసిపి ఐదేళ్ల పాలనలో అస్తవ్యస్తంగా తయారైన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టాలని విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు



యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) అన్నారు. గురువారం శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు తీసుకున్న అనాలోచిత నిర్ణయం వలన వైసిపి గద్దెనెక్కి ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందన్నారు. వైసిపి పాలన పీడకలగా మర్చిపోయి భవిష్యత్తు పైన దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపారమైన అనుభవం ప్రధాని మోడీ సమర్థవంతమైన పాలనపై నమ్మకంతో రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వానికి అఖండమైన విజయాన్ని అందించారని తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నిలిచిపోయిన ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను రాజధాని అమరావతి అభివృద్ధిని యజ్ఞంలా పూర్తి చేసి సంపద సృష్టించాలన్నారు. అమరావతి రాజధానిగా ఉండాలని గడచిన ఐదేళ్లుగా రాజధాని ప్రాంత రైతులు చేసిన ఉద్యమాలకు సంఘీభావం తెలిపి వారికి అండగా నిలబడ్డామన్నారు. రానున్న రోజుల్లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను రాజధాని అమరావతి ని పూర్తిచేసి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని సుజనా చౌదరి కోరారు.

# హొళగుంద 4వ వార్డు సమస్యలు పరిష్కరించండి

**హొళగుంద నవంబర్ 14 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని నాలుగో వార్డులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు మరియు ఎస్ డి పి ఐ నాలుగో వార్డ్



బ్రాంచ్ కమిటీ సభ్యులు గురువారం పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో వేళాపాళా లేకుండా కుళాయి నీళ్లు రావడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, అలాగే కొళాయి పైపులైన్లలో తుప్పు పట్టి కులాయి పైపుల నుండి నీళ్లు వృధాగా పోతున్నాయని దీని ద్వారా కాలనీకి వెళ్లే రహదారి సైతం ఇబ్బందికరంగా ఉందని వాటిని వెంటనే మరమ్మతులు చేపట్టి కొళాయి పైపులైన్లు కొత్తవి వేసి కాలనీవాసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు పంచాయతి సెక్రటరీని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులతోపాటు సభ్యులు అబురార్, రహిమాన్, బక్షికైఫ్, జమీల్, తదితరులు పాల్గొన్నారు.

## 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**దేవనకొండ నవంబర్ 14 సూర్య న్యూస్:** 108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీవో కు సిబ్బంది వినతి పత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా 108 ఉద్యోగులు రామచంద్ర, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే 108 సర్వీస్ లను నేరుగా



నిర్వహించాలి అని, స్లాబ్స్ ప్రకారం వేతనాలు చెల్లించాలి అని, 8 గంటలు పని విదానం అమలు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ లో ఈ ఎం టి పోస్టుల లో 108 ఉద్యోగులతో భర్తీ చేయాలి అని, సహజ మరణం మరియు ప్రమాదాల్లో చనిపోయిన వారికి 25 లక్షల ఎక్స్గ్రేసియా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చిల్డ్రన్స్ డే ను ఘనంగా నిర్వహించిన భాష్యం విద్యార్థులు







**దేవరపల్లి నవంబర్14 సూర్య న్యూస్ :** భాష్యం స్కూల్ నందు చిల్డ్రన్స్ డేను ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారులు ఎం. తిరుమలదాసు,కె. ఆర్. ఎస్. వి. వి. అప్పారావు వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యాశాఖాధికారి అప్పారావు మాట్లాడుతూ పిల్లల చేతుల్లో దేశభవిష్యత్తు ఉంటుందని చెప్పిన దార్శని కుడు, భారతదేశ మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా చిన్నారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుంటామని అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించడానికి కావలసిన జ్ఞానం . నైపుణ్యాలను సాధించాలని అన్నారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పి. పేరయ్య నాయుడు మాట్లాడుతూ చిన్నపిల్లల హక్కులను కాపాడే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరూ తీసుకోవాలని తద్వారా మెరుగైన సమాజం సార్ధకమవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో చాంప్స్ ప్రిన్సిపల్ షేక్ షబానా వైస్ ప్రిన్సిపల్స్ ఎం. వెంకటేశ్వరరావు, సుదీషా ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థుల పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# శ్రీ సాయి సన్నిధిలో సహస్ర దీపోత్సవం





**ఆలూరు నవంబర్ 14 సూర్య న్యూస్ :** ఆలూరు మండల పరిధిలోని గురువారం కమ్మరచేడు గ్రామంలో కార్తీక మాసం సందర్భంగా శ్రీ సాయి సన్నిధి లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు అనంతరం సహస్ర దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో గ్రామంలోని శ్రీ సాయి భక్తులు మరియు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళల్లో సామాజిక ఆర్థిక చైతన్యం నింపండి

**తప్పులు చేస్తే వదిలేది లేదు :జిల్లా పిడి**

**శిరివెళ్ల నవంబర్ 14సూర్య న్యూస్** మండల కేంద్రంలోని ఎంఎంఎస్ కార్యాలయంలో ఈసీలు,సీసీలు, ఇతర వెలుగు సిబ్బందితో గురువారం జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్



రెడ్డిసమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ పొదుపు మహిళల్లో సామాజిక ఆర్థిక రాజకీయ చైతన్యం నింపే కార్యక్రమాలను వెలుగు సిబ్బంది సీసీలు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.పొదుపు మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకొని ఆర్థికంగా మహిళల యొక్క కుటుంబాలను మహిళా సంఘాలను బలోపేతం చేయాలని పిడి ఆదేశించారు విధి నిర్వహణలో వివోఏలు గాని వెలుగు సీసీలు గాని సిబ్బంది గాని అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని పిడి హెచ్చరించారు.

# 5 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

**రుద్రవరం నవంబర్ 14 సూర్య న్యూస్** మండలంలోని కొండ మాయపల్లి గ్రామ సమీపంలో 5 మంది పేకాట రాయుళ్ల లను అరెస్ట్ చేసినట్లు ఎస్సై యు వి వరప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామ సమీపంలోని దర్గా దగ్గర ఉన్న ముళ్ల పొదల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో దాడి చేశామన్నారు. ఇందులో భాగంగా గ్రామానికి చెందిన సామ్సంగ్, మురళి, జమాల్ బాషా, చిన్న ఓబులేసు, మల్లెల ఓబులేసు, అనే వ్యక్తులు పేకాట ఆడుతుండగా అరెస్ట్ చేశామన్నారు.వారి వద్ద నుంచి రూ. 6560 నగదు పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరందరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు.

# ఆలూరు కొత్త సిఐగా వెంకట చలపతి



**ఆలూరు నవంబర్ 14 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం తాలూకా సర్కిల్ ఇన్స్పెక్టర్గా వెంకటాచలపతి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలో శాంతిభద్రతలపై ప్రత్యేక భద్రతా చర్యలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టి నిఘాను కట్టుదిట్టం చేసేలా చర్యలు చేపడతామని సూచించారు.

# పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ఇర్ఫాన్ భాష**

**ప్రొద్దుటూరు నవంబర్ 14 సూర్య న్యూస్** స్థానిక పట్టణం లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని ఎన్ని ప్రభుత్వాలు మారినా కేవలం వారి అభివృద్ధి కోసం మాత్రమే పనులు



చేసుకుంటున్నారని, ప్రొద్దుటూరు ఒక దోమల ఫ్యాక్టరీగా మారిందని, ప్రొద్దుటూరు అభివృద్ధికి ఏపార్టీ సహకరించడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం లోనే ప్రొద్దుటూరు అభివృద్ధి జరిగిందని, గురువారం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ గా నియమితులైన 13వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష మీడియా సమావేశం నిర్వహించి అన్నారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ ప్రొద్దుటూరులో అక్రమ కట్టడాలు ,ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, ఇసుక మాఫియా, గుట్కా, మట్కా ,క్రికెట్ బెట్టింగ్ ,లాంటి అసాంఘిక కార్యకలాపాలన్నీ విచ్చలవిడిగా జరుగుతున్నాయని, అప్పుడు వైసీపీ ప్రభుత్వాన్ని విమర్శించి టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందిన నంద్యాల వరదరాజుల రెడ్డి ఆ విమర్శలు మర్చిపోయి టిడిపి, వైసిపిలు కలిసి లాలూచీతనంగా వ్యవహరిస్తున్నారని, ప్రొద్దుటూరు నియోజకవర్గ సమస్యలు పట్టించుకోవడంలేదన్నారు.నియోజకవర్గ సమస్యలు ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కార దిశగా తీసుకెళ్తానని ఇర్ఫాన్ భాష ప్రజలను ఉద్దేశించి చెప్పారు.

# ఘనంగా బాలల దినోత్సవం..

**ఆలూరు ప్రగతి పాఠశాల నందు బాలల దినోత్సవ వేడుకలు**

**కర్నూలు బ్యూరో నవంబర్ 14 సూర్య న్యూస్:** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం కేంద్రంలోని స్థానిక ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు నవంబర్ 14 బాలల



దినోత్సవాన్ని పాఠశాల నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అదేవిధంగా ఆలూరు లోని మోడల్ స్కూల్ ,జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల, సెయింట్ జాన్స్ పాఠశాల మరియు వివిధ విద్యా సంస్థలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి నెహ్రూ యొక్క జీవిత చరిత్రను నెమరు వేసుకున్నారు.

# దేశానికి నెహ్రూ సేవలు మరువలేనివి: రాయలసీమ శకుంతల

**కర్నూలు నవంబర్ 14 సూర్య న్యూస్** దేశానికి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సేవలు మరువలేనివని రాయలసీమ మహిళ సంఘ్ వ్యవస్థాపక అధ్యక్షురాలు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాయలసీమ శకుంతల అభిప్రాయపడ్డారు.మంగళవారం నెహ్రూ 135వ జయంతి సందర్భంగా స్థానిక అశోక్ నగర్ లోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహం లో నిరాశ్రయుల మధ్యనెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాయలసీమ శకుంతల మాట్లాడుతూ నెహ్రూ మంచి పరిపాలనాదక్షుడని ఆగర్భ శ్రీమంతుడయినా నిరాడంబరుడని స్వాతంత్ర్య ఉద్యమంలో జైలు జీవితం గడిపాడని నెహ్రూ గారు మంచి రచయితగా పండితుడుగా చరిత్రకారుడిగా భారతదేశ రాజకీయాల్లో శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారని దేశ మొదటి ప్రధాని



అయ్యాక దేశాన్ని అనేక సంక్షోభాల నుండి గట్టెక్కించాడని నెహ్రూ గారు భారత ప్రజాస్వామ్య సౌధానికి నిర్మాత అయ్యాడని ప్రజాస్వామిక విధానం ఐదేళ్ల ఎన్నికల విధానం వల్లనే మోడీ లాంటి సాధారణ వ్యక్తులు నేడు ప్రధాని కాగలిగారని ప్రజాస్వామ్యంలో నియంతల మెడలు వంచేది ఎన్నికల విధానమేననిఈ ఎన్నికల విధానం లేకపోతే భారతదేశం కూడా మరో పాకిస్థాన్ లా, మయన్మార్ లా తయారై ఉండేదని సమసమాజ స్థాపనే పరిపాలన లక్ష్యం కావాలని నెహ్రూ ఆకాంక్షించారని చేసిన సేవలను శకుంతల కొనియాడారు.ఈ కార్యక్రమంలో కేర్ టెకేర్ లత శ్రీ,నిరాశ్రయులు ఉన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకులు వెంకట సుబ్బయ్య మృతికి సంతాపం

**యాడికి నవంబర్ 14 సూర్య న్యూస్** మండల పరిధిలోని చందన గ్రామానికి చెందిన దివంగత సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బీసీ రామప్ప తనయుడైన సిపిఐ సీనియర్



కార్యకర్త అయిన కామ్రేడ్ వెంకట సుబ్బయ్య 13వ తేదీ బుధవారం అకాల మరణం చెందడం జరిగింది . సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు ఓబిరెడ్డి, సిపిఐ నాయకులతో కలిసి వెంకటసుబ్బయ్య మృతికి గురువారం ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. సుబ్బయ్య భార్య పుల్లమ్మ. కుమారుడు బీసీ రామప్ప ని పరామర్శించిన వారిలో సాయినాథ,ధనుంజయ,మురళి కృష్ణ ,చందన రజక సూరప్ప, రజక వెంకట లక్ష్మయ్య, రజక బులికొండ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు భాగస్వామ్యం కావాలి:ఈ ఓ ఆర్ డి శ్రీహరి

**తుగ్గలి నవంబర్ 14 సూర్య న్యూస్** గ్రామ పంచాయితీలలో అభివృద్ధి పనులు చేపట్టడంలో పంచాయతీ కార్యదర్శులు భాగస్వామ్యం కావాలని ఈఓఆర్డి శ్రీహరి



పేర్కొన్నారు.గురువారం మండల పరిషత్తు సమావేశ భవనంలో పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్రోగ్రాం (జిపిడిపి) పై శిక్షణ కార్యక్రమం జరిగింది. గ్రామ పంచాయతీల అభివృద్ధికి స్థానికంగా వనరులను ఎలా సమకూర్చాలని విషయంపై, మరియు ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను ఎలా ఖర్చు చేయాలి అనే విషయాలను ట్రైనింగ్ కో ఆర్డినేటర్లు వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాజు నాయక్, నారాయణస్వామి,గోపాల్,కార్తీక్ రంగనాథ్,శివ,రామకృష్ణ, మనోహర్, శ్రీనివాసులు, దేవేంద్ర నాయక్, దేవేంద్ర,గీత,ముంతాజ్ బేగం,తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జీవించండి

**రెచ్చగొడు వ్యాఖ్యలు చేయకండి**

**చట్టం తన పని తను చేసుకుపోతుంది :సీఐ యుగంధర్**

**పామిడి నవంబర్ 14 సూర్య న్యూస్** పట్టణంలో కొంతమంది ఇష్టానుసారంగా వ్యవహరించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు పెడుతున్నారని తమ దృష్టికి



వచ్చింది ఎందుకంటే పామిడి పట్టణంలో చాలామంది ప్రశాంతంగా జీవిస్తూ ఉన్నారు కొంతమంది మాత్రం ఏమాత్రం ప్రజల గురించి ఆలోచించకుండా ఎక్కడపడితే అక్కడ ఆరోపణలు చేసుకుంటూ చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు అలాంటి వారిని ఎంతటి వారైనా ఉపేక్షించలేదు పట్టణంలో చాలామంది అక్రమ ఇసుక రవాణా మట్కా గ్యాంబ్లింగ్ చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారు అలాంటివి ఎవరైనా గతంలో చేసిన వారు ఎవరైనా ఉంటే ఇప్పుడు మానుకొని ప్రశాంతంగా జీవించండి మీకోసం మీ కుటుంబంలో ఉన్న పిల్లలు అందరూ ఇబ్బందులు పడటం ఖాయం అదే మీరు ప్రశాంతంగా ఉండి మీ కుటుంబాన్ని ప్రశాంతంగా చూసుకుంటే మీకు మీ కుటుంబానికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు ఏది ఏమైనా ప్రతి ఒక్క సమస్యకు పరిష్కారం ఉంటుంది ఎక్కడా గాని గ్రామాలలో గాని పట్టణంలో గానీ రెచ్చగొట్టే వ్యాకలు చేసుకుని గొడవలు సృష్టించుకునే విధంగా చాలా గ్రామాలు ఉన్నాయి. అలాంటివి చేయకండి ఎందుకంటే ఎంతటి వారినైనా నా దృష్టికి వస్తే తప్పు చేసిన వారిని కచ్చితంగా శిక్షిస్తానని సర్కిల్ ఇన్స్పెక్టర్ తెలియజేశారు.

## విజన్ హైస్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం

**యాడికి నవంబర్ 14 సూర్య న్యూస్** మండలం లోని విజన్ హై స్కూల్లో భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా విజన్ విద్యా సంస్థల నందు






ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.నెహ్రూ గాంధీ స్ఫూర్తితో భారత స్వాతంత్ర సంగ్రామం లో పాల్గొని స్వాతంత్ర సాధన కొరకు కృషి చేశారని అలాగే స్వాతంత్ర్యం సిద్ధించాక తొలి ప్రధాని గా నవభారత నిర్మాణంలో పంచవర్ష ప్రణాళిక లతో వ్యవసాయం మరియు పారిశ్రామిక అభివృద్ధి లో భారతదేశం వృద్ధి సాధించే విధంగా ఆయన కృషి చేశారని,అలాగే యుద్ధ సమయాల్లో చాకచక్యంగా వ్యవహరించారని,అలాగే నేటి బాలలే రేపటి పౌరులు అని ఆయన ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దాన్ని సాధించే దిశ గా అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో విజన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మారెళ్ల హైందవ శంఖారావం కమిటీ ఏర్పాటు

**తుగ్గలి నవంబర్ 14 సూర్య న్యూస్** మండల.పరిధిలోని మారెళ్ల గ్రామం లో హైందవ శంఖరావము గురు వారం మారెళ్ల గ్రామంలో జరిగింది. ఈ సందర్బంగా కమిటీని ఎన్నుకు న్నారు. కన్వీనర్ గా బాలాజీ,సహా కన్వీనర్ కే.



సుంఖిరెడ్డి,రవాణా రంగనాయకులు, మీడియా మాధవస్వామి,సోషల్ మీడియా సురేంద్ర,ప్రచార సామాగ్రి రామకృష్ణ రెడ్డి,నిధి ప్రముఖ్ తదితరలను ఎన్నికోవడం జరిగింది.ఈ కార్యక్రమం లో సంఘ్ నాయకులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి మహాప్రభు..!

**పామిడి నవంబర్ 14 సూర్య న్యూస్** పట్టణంలో రోడ్డు విస్తరణ చేస్తున్న సంగతి తెలిసినదే అందులో భాగంగానే ఫారెస్ట్ బంగ్లా దగ్గర కొన్ని సంవత్సరాల నుంచి మేము



నివాసముంటున్నాము మాకు ఎక్కడైనా ఉండడానికి న్యాయం చేసి రోడ్డు విస్తరణ చేసుకోవాలని తాసిల్దార్ శ్రీధర్ మూర్తికి వినతిపత్రం సమర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ రోడ్డు విస్తరణకు మేము ఏమీ అర్థం కాదు మాకు కొన్ని సంవత్సరాలు ఎక్కడ ఇల్లు లేక ఉన్నాము మాకు న్యాయం చేయాలన్నారు అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ మీకు ఎక్కడైనా స్థలాలు లేకుంటే ప్రభుత్వం నుండి ఇచ్చే రెండు సెంట్లు స్థలము హౌస్ కోసం ప్రభుత్వంలో వచ్చే హౌసింగ్ స్కీం కూడా అందేదాట్లు చూస్తామన్నారు అంతేగాని మీరు రోడ్డుకు అడ్డంగా ఆర్ఎంబి స్థలాల్లో ఉన్న వారిని ఎప్పటికైనా కచ్చితంగా తీసేస్తాం మీరు అభివృద్ధికి అడ్డుకోకుండా సహకరించి మీకు కచ్చితంగా న్యాయం చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై కేసు నమోదు

**కర్నూలు బ్యూరో నవంబర్ 14 సూర్య న్యూస్:** సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై కర్నూలు జిల్లా ఆలూరులోని పోలీసు స్టేషన్లో తెదేపా మండల కన్వీనర్ అశోక్ కుమార్ యాదవ్, మరియు టీవీ5 విలేకరి గోపాల్ తెదేపా నాయకులు తదితరులు ఫిర్యాదు చేసి, పోసాని కృష్ణ మురళిని ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీవీ5 మరియు టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత సినీ నటుడు పోసాని మురళీ కృష్ణ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అలాగే టిటిడి మరియు మీడియా ప్రతిష్టకు భంగం కలిగేలా ఆయన వ్యవహరిస్తున్నారని ఆయన వ్యవహార శైలి మార్చుకోవాలని , ఆయన చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. అలాగే టీటీడీ చైర్మన్ పదవి వచ్చిందని బిఆర్ నాయుడు ఒక గుండా అని ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్నారని ముఖ్యమంత్రి మరియు కూటమి ప్రభుత్వాన్ని దిగజార్చే విధంగా మాట్లాడారని పోసాని



కృష్ణ మురళి పై మండిపడ్డారు. మీడియాపై సభ్య సమాజం తలదించుకునేలా అసభ్య పదజాలం ఉపయోగించి మాట్లాడిన పోసాని కృష్ణమురళి పై దర్యాప్తు జరిపి ఎఫ్ఐఆర్ నమోదు చేసి ఆయనపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెదేపా కూటమి నాయకులు రాజశేఖర్,టిఎన్టియుసి జిల్లా కార్యదర్శి అంజి, తెలుగు యువత నియోజకవర్గ అధికార ప్రతినిధి అంబన్న, పెద్ద హొతూరు సర్పంచ్ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 15 నవంబర్, 2024

# వాళ్లవన్నీ అబద్ధాలే...

**వైసీపీ ఎమ్మెల్సీపై మంత్రి సవిత ఫైర్**

**బడ్జెట్ పై చర్చలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**వాళ్ల అప్పులు మేం తీరుస్తూ... అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం : మంత్రి సవిత**

**అమరావతి నవంబర్ 14 సూర్య న్యూస్ :** గత జగన్ ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర బీసీ,



ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలి పారు. గురువారం శాసనమం డలిలో బడ్జెట్ పై చర్చ సంద ర్భంగా మంత్రి సవిత మాట్లా డుతూ, వైసీపీ సభ్యులు తమ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అబద్ధాలు వల్లివేస్తున్నారని, అసత్యాలు మాట్లాడుతున్నారని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని మండిపడ్డారు. అధికాంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు మెగా డీఎస్సీ నిర్వహణపై మొదటి సంతకం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పెన్షన్లు పెంచామని, అన్న క్యాంటీన్లు ప్రారంభించామని, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామని తెలిపారు. తమ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామన్నారు. గత జగన్ ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి పట్టించుకోడం మానేసిందన్నారు. పెన్షన్లు మూడు వేలకు పెంచుతామని, అయిదేళ్ల పాటు వాయిదాల రూపంలో పెంచారని ఎద్దేశా చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు తమ ప్రభుత్వం తీరుస్తూ... అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, సంపద సృష్టిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

## తాడిమర్రి మండలం కునుకుంట్ల కుంటకు


# నీరివ్వండి

**ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు గ్రామస్థుల విజ్ఞప్తి**

**పీఏబీఆర్ కాల్వ నుంచి నీరు ఇవ్వాలన్న రైతులు**

**నేనే స్వయంగా గ్రామానికి వచ్చి పరిశీలిస్తానన్న శ్రీరామ్**

**ధర్మవరం నవంబర్ 14 సూర్య న్యూస్:** ధర్మవరం నియోజకవర్గం తాడిమర్రి మండలం కనుకుంట్ల గ్రామంలో నీరు లేక నిర్జీవంగా మారిన కుంటకు పీఏబీఆర్ ద్వారా నీరు




ఇవ్వాలని గ్రామస్థులు ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు విజ్ఞప్తి చేశారు. ధర్మవరం టీడీపీ కార్యాలయానికి గ్రామస్థులు తరలివచ్చి శ్రీరామ్ ను కలిశారు. గత కొన్నేళ్లుగా కుంటలో నీరు లేక భూగర్భజలాలు ఇంకిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. పీఏబిఆర్ కుడి కాలువ తాడిమర్రి మండలంలో ఉన్నప్పటికీ నీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఈసారి ప్రాజెక్టుల్లో నీరు ఉన్న నేపథ్యంలో కనీసం ఈ ఏడాదైనా కాల్వకు నీరు ఇవ్వాలని రైతులు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పరిటాల శ్రీరామ్ వాస్తవంగా కునుకుంట్లకు నీరు వచ్చే మార్గాలను తానే స్వయంగా గ్రామానికి వచ్చి పరిశీలిస్తానని చెప్పారు. శుక్రవారం రోజు గ్రామానికి వచ్చి పరిస్థితి చూసి కచ్చితంగా జలవనరుల శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

# నెహ్రూ జీవితం ఆదర్శప్రాయం

**మేయర్ మహమ్మద్ వసీం**

**అనంతపురం నవంబర్ 14 సూర్య న్యూస్:** దేశాభ్యుదయానికై అనునిత్యం పాటుపడిన పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని నగర మేయర్ మహమ్మద్ వసీం కొనియాడారు. నగర పాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్



లో పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి మేయర్ మహమ్మద్ వసీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి లతో కలసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ భారతదేశానికి మొదటి ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన జవహర్ లాల్ నెహ్రూ సుదీర్ఘంగా పదిహేడేళ్లపాటు దేశప్రగతికై విశేష కృషి చేసి దేశ అభిరుద్దిలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు.పిల్లలపై ఆయన అభిమానానికి గుర్తుగా ఆయన పుట్టిన రోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నారన్నారు.ఆయన చూపిన బాటలో నడవడమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,సైఫుల్లా బేగ్,అబుసలేహా,లాలూ,డిప్యూటీ కమీషనర్ వెంకటేశ్వర్లు,ఈఈ రాధా కృష్ణ ,డిఈ లు నరసింహులు,ద్రాక్షాయణి,వైసీపీ నాయకులు షేక్ జావిద్,కాకర్ల శీనా,సిఐటియు రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## పోసాని పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

**జిల్లా ఎస్పి వి.రత్నం ఐ. పి.ఎస్. ను కోరిన తెలుగు దేశం నాయకులు**

**పుట్టపర్తి నవంబర్ 14 సూర్య న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్. పి. వి. రత్న ఐ. పి. ఎస్. ను కార్యాలయంలో కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ అయినటువంటి



బిఆర్ నాయుడు మీద దాదాపు రెండు పర్యాయాలుగా టీవీ5 అధినేతగా ఉన్నటు వంటి వ్యక్తి దాదాపు ఈ రాష్ట్రంలో పదివేల కుటుంబాల ఆశ్రయంగా ఉన్నటువంటి వ్యక్తిని పట్టుకొని పోసాని కృష్ణ మురళి అసలు బుద్ధిలేని ఆరోపణలు చేస్తున్నారు, ఇప్పటికైనా హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడుతున్నారు సరైన పద్ధతి కాదు పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా అంటే మీరు వారి మీద చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకో, ఇది తప్పు ఎప్పటికి అయినా మీరు చేసే ఆరోపణలు ప్రజలు గమనిస్తుంటారు. మీరు చేసే వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, అలాగే ఇతని పై చట్ట పరమైనటువంటి కేసులు నమోదు చేయాలి అన ఎస్పీ ని బేకరీ నాయుడు కలసి కంప్లైంట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ సుబ్రమణ్యం, కుళ్లాయప్ప, రమణ, గంగాధర్ తదితరులు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి నాయకత్వంలో దేవీపట్నం మండల ఇన్చార్జి మరిసెట్ల బుజ్జి

# కొన్ని గ్రామాల్లో టీడీపీ సభ్యత్వ కార్యక్రమం నమోదు

**తూర్పుగోదావరి/ దేవపట్నం నవంబర్ 14 సూర్య న్యూస్:** ఇందుకూరు1 మంటూరు ఆర్ అండ్ ఆర్ కాలనీ లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి విజయ భాస్కర్ ఆదేశాల మేరకు ట పార్టీ మండల పార్టీ ప్రెసిడెంట్ మరిసెట్ల వెంకటేశ్వరరావు (బుజ్జి) నేతృత్వంలో నియోజవర్గం మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్ (పండు) ఆధ్వర్యంలో ఇందుకూరు1 మంటూరు, ఏనుగుల గూడెం, అగ్రహారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఒక్కరోజులోనే 123 సభ్యత్వాలు చెయ్యడం జరిగింది..కార్యక్రమన్ని



ఉద్దేశించి నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కేశవరపు చంద్రకుమార్(పండు) మాట్లాడుతూ టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి మరణం సంభవించినప్పుడు మట్టి ఖర్చులు పది వేలు,ఐదు లక్షల రూపాయలు ప్రమాద భీమా వస్తుందని దానితోపాటు ప్రభుత్వం ఇచ్చే చంద్రన్న భీమా 10 లక్షల రూపాయలు మొత్తం 15 లక్షల రూపాయలు అందుతుందని తెలియజేశారు.కార్యక్రమంలో భూత్ ఇన్చార్జి రాచ శ్రీనివాస్ రెడ్డి,చెదల వరలక్ష్మి తెలుగుదేశం కార్యకర్తలు చెదల శ్రీనివాసరెడ్డి, కత్తుల కృష్ణ రెడ్డి,కేచ్చేలా రమణ రెడ్డి చెదల కిరణ్ రెడ్డి, బోళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు ఎస్సైగా దిలీప్ కుమార్

**ఆలూరు నవంబర్ 14 సూర్య న్యూస్:** మండలం సబ్ ఇన్స్పెక్టర్ గా దిలీప్ కుమార్ నియమించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు పోలీసులు తెలిపారు.ప్రస్తుతం ఇక్కడ పనిచేసిన ఎస్సై ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విఆర్ కు వెళ్లారని ఆయన స్థానంలో అన్నమయ్య జిల్లా నుండి ఆలూరు కు బదిలీపై ఎస్సై దిలీప్ కుమార్ కు ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు.

## మా నియోజకవర్గంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు

# నిధులు కేటాయించాలి

**రాజానగరంలో చివరి ఎకరం వరకు నీరు అందించడానికి ప్రభుత్వం సహకారం కావాలి**

**శాసనసభలో రైతన్నల కోసం గళం విప్పిన రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరాం**

**తూర్పుగోదావరి /రాజానగరం నవంబర్ 14 సూర్య న్యూస్:** ఇరిగేషన్ ప్రాజెక్టులు గత వైసిపి పాలకుల నిర్లక్ష్యం వల్ల తిరోగమన దిశకు చేరాయని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



తెలిపారు. శాసనసభ సమావేశాల్లో బుధవారం ఎమ్మెల్యే బలరామకృష్ణ రాజనగరం నియోజకవర్గం లోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, వాటి నిర్వహణ, గత వైసిపి పాలకుల నిర్లక్ష్యంతో కుంటుపడిన ఎత్తిపోతల పథకాలు, రైతుల కష్టాలపై మాట్లాడారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో కనీసం సాగునీటి కాలువల్లో పూడికలు కూడా తీయలేదని విమర్శించారు. పుష్కర, చాగల నాడు, పురుషోత్తపట్నం, వెంకట్ నగరం ఎత్తిపోతల పథకాలకు సంబంధించి కనీసం మోటర్ల రిపేర్లకు నిధులు కేటాయించలేదని మండిపడ్డారు. సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేసి.. రైతులకు తీవ్ర అన్యాయం చేసిన ఘనత వైసిపి ప్రజా ప్రతినిధులకే దక్కుతుందని దుయ్యబట్టారు. రాజానగరం నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల దుస్థితిపై ప్రభుత్వానికి, ఇరిగేషన్ శాఖ మంత్రి కి సమగ్ర వివరాలతో నివేదికలు అందించామని బలరామకృష్ణ తెలిపారు. ఎత్తిపోతల పథకాలకు బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి మన కూటమి ప్రభుత్వం చెబుతున్నట్లుగా చివరి ఎకరాకు సాగునీరు అందించే దిశగా పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

# మధుమేహంపై అధైర్య పడవద్దు

**రాజమండ్రి కిమ్స్ ఆస్పత్రి వైద్యులు**

**రాజమహేంద్రవరం (సిటీ ) నవంబర్ 14 సూర్య న్యూస్:** మధుమేహం సోకిందనేసరికి అధైర్య పడుతున్నారు. ముఖ్యంగా శరీరానికి సరిపడా వ్యాయామం లేకపోవడం, ఆహారపు







అలవాట్లు మార్పు వల్ల మధుమేహం సోకుతుంది.మొట్ట మొదటగా దీనిపై అపోహలు విడనాడాలని రాజమండ్రి కిమ్స్ ఆస్పత్రి వైద్యులు పేర్కొన్నారు. గురువారం ప్రపంచ మధుమేహ దినోత్సవం పురస్కరించుకొని కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వెంకటేశ్వర వాకర్స్ పార్క్, గౌతమ్ ఘాట్, హ్యాపీ స్ట్రీట్ లో 500 మందికి ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి,అవేర్నెస్ కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరు ముందుగా రక్తపరీక్షలు చేయిం చుకుని, మధుమేహం నిర్ధారణ అయితే అధైర్య పడవద్దు అన్నారు.తగు జాగ్రత్తలతో నివారణ పొందవచ్చునని సూచించారు. అదే విధంగా కిమ్స్ హాస్పిటల్ లోని రోగుల సహాయకులకు మధుమేహ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## రాజమండ్రి లో శివ సాయి

# కూచిపూడి నృత్య కాళాక్షేత్రం

**హైదరాబాద్ లో తన ప్రతిభను చాటున్న చిరంజీవి అభి**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 14సూర్య న్యూస్:** పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా హైదరాబాద్ ఫిలిం నగర్ లోగల ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారి డా. డి రామానాయుడు కల్యాణ మండపంలో ఈ రోజు చిరంజీవి " సి హెచ్ అభి" కూచిపూడి నృత్యం లో తన అపురూప కళా ప్రతి భను చాటుకుంది. రాజ మండ్రి లో శివ సాయి కూచిపూడి నృత్య కాళాక్షేత్రం నిర్వాహకులు శ్రీమతి తణుకు సాయి మాధవి వారి ఆధ్వర్యంలో అనేకమంది చిరంజీవు లకు శిక్షణ నిస్తు రాజమండ్రి ప్రతిష్ట ను ఖండాన్తరాలకు వ్యాపింప చేస్తున్న నృత్య కళా పితామహి "సాయి మాధవి" వారికి కూచిపూడి కళామ తల్లి అభిమానుల తరుపున , ప్రసిద్ధి సాహితి నగరం



రాజమండ్రి ప్రజల తరుపున ప్రత్యేక అభినందనలు తెలియచేస్తున్నాము చిరంజీవి "అభి" తో పాటుగా వారి ప్రతిభను కనపరచిన తోటి బాలిక నృత్య కారులను పలువురు అభినందనలతో ముంచేత్తారు . శివ సాయి కూచిపూడి నృత్య కళా క్షేత్రం చిన్నారులైన జోషికా సింగ్, దాన్యశ్రీ , శాన్విశ్రీ, లేఖన, సహస్ర , ఎషిత లకు మంచి భవిష్యత్ వుంటుందని పెద్దలు ఆశీర్వదించారు. సాహితీ నగరం అయిన రాజమండ్రి ప్రస్థానాన్ని అనేక ప్రాంతాలకు వ్యాపింప చేస్తున్న శివ సాయి కూచిపూడి నృత్య కళా క్షేత్రం వారికి రాజమహేంద్రి యూత్ సర్కిల్ తరుపున హృదయ పూర్వక అభినందనలు తెలియచేశారు.

## బాలల దినోత్సవం సందర్భంగా డ్రాయింగ్ లో గెలుపొందిన

# విద్యార్థులకు పాత ఇండియా బహుమతులు

**దేవరపల్లి నవంబర్ 14 సూర్య న్యూస్** బాలల దినోత్సవం సందర్భముగా పార్డ్ ఇండియా ఇ రకాన్ సంయుక్తంగా నిర్వహి స్తున్న యర్నగూడెం ఎంపీపీ స్పెషల్ స్కూల్,మరియు బొల్లిన




గంగరాజు జిల్లాపరిషత్ స్కూల్లో నిర్వహిస్తున్న ఆఫ్టర్ స్కూల్ సెంటర్స్ లో డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు స్కూల్ ప్రధానోపాధ్యాయులు గార్లతో ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో పి. రవిబాబు,ఉభాచంద్రరావు,ఉపాధ్యాయులు,పార్డ్ ఇండియా సభ్యులు సోమసేటి వెంకట్రావు,హేమాకుమార్,గుద్దే నాగమణి,బేతాళ నాగమణి,విద్యార్దులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలి

**జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**

**అనంతపురం నవంబర్ 14 సూర్య న్యూస్ :** అనంతపురం - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా నిర్మించిఉన్న ధర్మవరం మండలం కునుతూరు గ్రామం వద్దనున్న లే అవుట్ లో అభివృద్ధి పనులు వేగంగా చేప ట్టాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశిం చారు. గురువారం శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరం



మండలం కునుతూరు గ్రామం వద్ద అనంతపురం - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా ఏర్పాటు చేస్తున్న లే అవుట్ ను జెసి పరిశీలించారు. ఈ సందర్భంగా లేఅవుట్ లోని రోడ్లను పరిశీలించి రోడ్ల యొక్క విస్తీర్ణము, నాణ్యత మరియు వాటిలో వాడిన మెటీరియల్ గురించి జాయింట్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లేఅవుట్ లో కల్వర్టులు, డ్రైనేజ్ వ్యవస్థ యొక్క పనులను నాణ్యతగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ గౌరీ శంకర్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుశ్యంత్, తదితరులు పాల్గొన్నారు.

# శాసనసభ సాక్షిగా తన తల్లిని అవమానించారన్న లోకేశ్

**ఏపీ స్టేట్ బ్యూరో నవంబర్ 14సూర్య న్యూస్** గత వైసీపీ పాలనలో చంద్రబాబు ప్రతిరోజూ అసెంబ్లీకి వచ్చారని, నా తల్లిని అవమానించిన తర్వాతే బాయ్ కాట్ చేశారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. వైసీపీ దుష్ప్రచారం చేస్తోందంటూ ఆయన ఇవాళ శాసనమండలిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలిలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, వైసీపీ ప్రచారం పట్ల బదులిచ్చారు. "చంద్రబాబు సభ నుంచి పారిపోయారని వైసీపీ సభ్యులు మాట్లాడుతున్నారు. చంద్రబాబు గారు హౌస్ కు వచ్చారు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానించారు. అది గుర్తుపెట్టుకోండి మీరు. ఈ సభ గౌరవ సభగా మారిన తర్వాతే మళ్లీ వస్తా అన్నారు. నా తల్లిని అవమానించిన విషయం మీకు గుర్తులేదా? ఈ రోజు కావాలని సోషల్ మీడియాలో పోస్టులు కూడా అదే విధంగా పెడుతున్నారు. నా తల్లిని అవమానించలేదని మీరు ఏవిధంగా మాట్లాడతారు? మీరున్నారా హౌస్ లో? షర్మిల గారిని అవమానిస్తారు, విజయలక్ష్మి గారిని అవమానిస్తారు, నా తల్లిని అవమానిస్తారు! ఇవన్నీ గుర్తులేవా మీకు? నేను కూడా మీలాగే



మాట్లాడగలను... కానీ, ఏనాడూ మేం మాట్లాడలేదు. జగన్ రెడ్డి కుటుంబం గురించి మేం ఏనాడూ మాట్లాడలేదు. మా సభ్యులు కూడా ఏనాడూ మాట్లాడలేదు. శాసనసభ సాక్షిగా నా తల్లిని అవమానిస్తే చూస్తూ కూర్చోమంటారా? 2022 వరకు చంద్రబాబు ప్రతి రోజూ హౌస్ కు వచ్చారు. ప్రతి రోజూ హౌస్ లో నిలబడ్డారు. సింగిల్ గా నిలబడ్డారు సింహంలా. గుర్తుపెట్టుకోండి, పోరాడారు. నా తల్లిని అవమానించారు గనుకనే బాధ తట్టుకోలేక సభను బాయ్ కాట్ చేసి బయటకు వెళ్లారు. సభలో మా ఎమ్మెల్యేలు ఉన్నారు. అదీ మా చిత్తశుద్ధి! మరి, ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు ఎందుకు రావడం లేదని అడుగుతున్నా. జగన్ రెడ్డి కాకుండా 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎవరిని అవమానించినా ఎట్టి పరిస్థితుల్లోనూ తాము సమర్థించడం లేదని బొత్స అంటున్నారు. ఎవరైతే ఆ రోజు అవమానించారో వారికి టికెట్లు ఇచ్చారు కదా. అది సమర్థించడం కాదా? వైసీపీ మండలిపక్ష నేత బొత్స ఆలోచించాలి. రాష్ట్ర ప్రజలు ఆనాడు చూశారు. అన్నీ రికార్డెడ్ గా ఉన్నాయి. బొత్స ఎందుకు సమర్థిస్తున్నారో నాకు అర్థం కావడం లేదు" అంటూ నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.